http://www.agnidharanews.com

# అగ్నిధార

బుధవారం 22 అక్టోబర్ 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad



**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 80088 17828**





# సీఎంగా ఆయనకే మద్దతు

## కానీ...స్థానిక ఎన్నికల్లో మాత్రం..

- ప్రధాన పోరు మాత్రం కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్యలోనే ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు
- గులాబీ పార్టీ తన అభ్యర్థిగా మాగంటి సునీతను రంగంలో నిలిపింది
- కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్‌ను పోటీలో ఉంచింది
- ఈ రెండు పార్టీలు గెలుపును అత్యంత సవాల్ గా తీసుకున్న నేపథ్యంలో పోటీ హోరా హోరిగా సాగే అవకాశం కనిపిస్తోంది.

హైదరాబాద్

బిసి రిజర్వేషన్లు ఖరారు కాకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఆగిపోయాయి. కానీ తెలంగాణ రాజకీయాలు మాత్రం హాట్ హాట్‌గా సాగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు. ఈ నియోజకవర్గంలో మొన్నటిదాకా ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ అనారోగ్యం వల్ల కన్నుమూశారు. దీంతో ఈ నియోజకవర్గంలో అనివార్యంగా ఉప ఎన్నిక వచ్చింది. ఈ ఉపఎన్నిక అటు భారత రాష్ట్ర సమితికి.. ఇటు అధికార కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా నిలిచింది. దీంతో రెండు పార్టీలు హోరా హోరీగా పోరాడుతున్నాయి. బిజెపి తన అభ్యర్థిని పోటీలో నిలిపినప్పటికీ.. ప్రధాన పోరు మాత్రం కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్యలోనే ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. గులాబీ పార్టీ తన అభ్యర్థిగా మాగంటి సునీతను రంగంలో నిలిపింది. కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ ను పోటీలో ఉంచింది. ఈ రెండు పార్టీలు గెలుపును అత్యంత సవాల్ గా తీసుకున్న నేపథ్యంలో పోటీ హోరా హోరిగా సాగే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఈ రెండు పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేశాయి. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ పోటీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు. కార్యకర్తలను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో నవీన్ యాదవ్ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన తన గెలుపుపై బలమైన నమ్మకంతో ఉన్నారు. నవీన్ యాదవ్ కు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ మద్దతు పలికారు. దీంతో గెలుపు తనదేనని నవీన్ యాదవ్ చెబుతున్నారు. గెలుపు, ఓటముల విషయం పక్కన పెడితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పరిస్థితి ఎలా ఉంది? అక్కడి ఓటర్లు ఏమనుకుంటున్నారు.. ఎవరు గెలిచే అవకాశం ఉంది.. ఈ అంశాలపై ఆర్ఆర్ పొలిటికల్ సర్వేస్ అనే సంస్థ ఒక సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎవరు ఉండాలనే అంశంపై ప్రజలను అభిప్రాయం కోరితే 33.35% ఉంది సునీతకు జై కొట్టారు. నవీన్ యాదవ్ కు ఓటు వేస్తామని 49.55 శాతమంది చెప్పారు.. 12.5 శాతం మంది తెలియదు, చెప్పలేము అనే సమాధానం వెల్లడించారు.. పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి అనే అంశాలను ప్రస్తావిస్తే.. రేవంత్ రెడ్డికి అనుకూలంగా 19.79 శాతం మంది, కెసిఆర్ కు అనుకూలంగా 67.70 శాతం మంది సమాధానం చెప్పారు. తెలియదు, చెప్పలేమని 12.5 శాత మంది సమాధానం చెప్పారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసే సత్తా ఎవరికి - మిగతా3లో




## అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న భారత్

- ధర్మాన్ని నిలబెట్టాలని శ్రీరాముడు మనకు బోధించారు
- అలాగే అన్యాయాన్ని ఎదరించడానికి ధైర్యాన్ని సైతం ఇచ్చారు
- దేశంలో నక్సలిజం, మావోయిస్టులను దాదాపుగా నిర్మూలించాం.. అందువల్లే ఇది సాధ్యమైంది




## వచ్చే ఏడాది నాటికి మావోయిజం అంతం

- వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తాం
- భద్రతా బలగాల సమష్టి కృషితో గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు వస్తున్నాయి
- ఈ ఏడాది కూడా పలువురు అగ్రశ్రేణి నక్సలైట్లను మట్టుబెట్టినట్లు వెల్లడి



## ఎన్డీఏ గెలిస్తే.. బిహార్ సీఎం ఎవరు?

- “నితీష్ మా ఎన్నికల ప్రచారానికి నాయకత్వం వహిస్తారు
- ఎన్డీఏ కూటమిలోని భాగస్వామ్య పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు ముందుగా తమ తమ పార్టీ నాయకులను ఎన్నుకుంటారు
- తర్వాత వారు కలిసి కూర్చుని తదుపరి ప్రభుత్వానికి ఎవరు నాయకత్వం వహించాలో నిర్ణయిస్తారు

## మావోయిస్టులు లొంగిపోయి

# జన జీవన స్రవంతిలో కలవాలి




- మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసిపోవాలి
- తద్వారా దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి
- పోలీస్ అంటే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని, విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడు
- పోలీసు అమరవీరులను స్మరించుకునే రోజు అక్టోబర్ 21కి మహోన్నత చరిత్ర ఉంది


హైదరాబాద్

అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని, తద్వారా దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గోషామహల్ పోలీసు గ్రౌండ్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి పోలీసులపై ప్రశంసలు కురిపించారు. పోలీస్ అంటే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని, విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడన్నారు. ఒకవైపు నెత్తురు చెందుతున్నా, ప్రజల రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని.. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించు కోవడం మనందరి కర్తవ్యం అన్నారు. మనకున్న - మిగతా3లో



## జూబ్లీహిల్స్‌లో ఆ మూడు కుటుంబ పార్టీలకు బుద్ధి చెప్పాలి

- “జూబ్లీహిల్స్ అంటే ఎంతో అభివృద్ధి చెందిన, ధనవంతులు ఉండే ప్రాంతం అనుకుంటాం
- రోడ్లు బాగుంటాయి అని భావిస్తాం
- కానీ.. ఎక్కడ చూసినా చెత్త, మురుగునీరు ఉంటోంది.
- సరైన రోడ్లు, వీధి లైట్లు ఉండవు
- హైదరాబాద్‌ను లండన్, వాషింగ్టన్, సింగపూర్ చేస్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌస్‌లో ఉన్నారు




## సీఎం వద్దే హెూంశాఖ.. పోలీసులకే రక్షణ లేదు

- ఒక రౌడీషీటర్.. పోలీసును హత్య చేసిన ఘటన రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో బహిర్గతం చేసింది.
- పోలీసులకే రక్షణ లేకపోవడమేంటి?
- ముఖ్యమంత్రి దగ్గర హెూమ్ శాఖ ఉన్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవు
- కానిస్టేబుల్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి

## జీవన్ రెడ్డి ఆరోపణలపై అధ్యయనం చేస్తాం

- సురేఖ వివాదం ముగిసింది
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- జీవన్ రెడ్డికి ఏమైనా సమస్యలుంటే అక్కడి మంత్రి లక్ష్మణ్ పరిష్కరిస్తారు
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మాట్లాడేప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలలి
- సున్నితమైన అంశాలపై స్పందించేటప్పుడు సంయమనం పాటించాలి



హైదరాబాద్

తనను మానసికంగా హింస పెడుతున్నారని.. కాంగ్రెసోడు అడిగితే అభివృద్ధి చేయరా? అంటూ ఆ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి చేసిన భావోద్వేగ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డి తమ సీనియర్ నేత అని.. ఆయన చెప్పున్న అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. జీవన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై అధ్యయనం చేస్తామన్నారు. జీవన్ రెడ్డికి ఏమైనా సమస్యలుంటే అక్కడి మంత్రి లక్ష్మణ్ పరిష్కరిస్తారని చెప్పారు. మంత్రుల్లో తనకంటే సీనియర్లు ఉన్నారని. తన కంటే జూనియర్లు ఉన్నారని వ్యాఖ్యానించారు. నిన్నటితో మంత్రి కొండా సురేఖ వివాదం ముగిసిందని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మాట్లాడేప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. సున్నితమైన అంశాలపై స్పందించేటప్పుడు సంయమనం - మిగతా3లో

# అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న భారత్


**న్యూఢిల్లీ :** భారతదేశం.. ఆపరేషన్ సిందూర్ ద్వారా ధర్మాన్ని పాటించడమే కాకుండా ప్రతీకారం సైతం తీర్చుకుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరులందరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత జరుగుతున్న రెండో దీపావళి వేడుకలు ఇవి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ధర్మాన్ని నిలబెట్టాలని శ్రీరాముడు మనకు బోధించారని.. అలాగే అన్యాయాన్ని ఎదరించడానికి ధైర్యాన్ని సైతం ఇచ్చారని చెప్పారు. అందుకు ఈ ఏడాది మేలో జరిగిన ఆపరేషన్ సిందూరు ద్వారా ఇది నిరూపితమైందని ప్రధాని మోదీ వివరించారు. అదీకాక ఈ దీపావళి వేళ దేశంలోని మారుమూల జిల్లాల్లో సైతం దీపాలు వెలిగించి పండగ చేసుకున్నా



రని పేర్కొన్నారు. దేశంలో నక్సలిజం, మావోయిస్టులను దాదాపుగా నిర్మూలించామని.. అందువల్లే ఇది సాధ్యమైందని వివరించారు. చాలా మంది మాజీ తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిసి.. రాజ్యాంగంపై నమ్మకంతో అభివృద్ధికి దోహదపడుతున్నారని చెప్పారు. దసరా నవరాత్రులు ప్రారంభ వేళ.. జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలోని పౌరులకు రూ. వేల కోట్లు ఆదా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఈ నిర్ణయం జీవితాన్ని సులభతరం చేయడంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుతుందన్నారు. ఒక భారత్, ఉత్తమ భారత్ స్ఫూర్తిని నిలబెట్టడం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. అన్ని భాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన సైతం కల్పించుకోవాలని కోరారు.

# వచ్చే ఏడాది నాటికి మావోయిజం అంతం

**న్యూఢిల్లీ :** దేశంలో మావోయిజంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. భద్రతా బలగాల సమష్టి కృషితో గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు వస్తున్నాయని రాజ్‌నాథ్ తెలిపారు. ఈ ఏడాది కూడా పలువురు అగ్రశ్రేణి నక్సలైట్లను మట్టుబెట్టినట్లు వెల్లడించారు. మావోయిజం ప్రభావిత జిల్లాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందని, మిగిలిన కొన్ని ప్రాంతాలను కూడా వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిస్థాయిలో మావోయిస్టు రహితంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. “ఈ సమస్య జాడలు కూడా లేకుండా పోతాయని దేశం మొత్తం నమ్మకంతో ఉంది” అని ఆయన అన్నారు. ఒకప్పుడు ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో మావోయిజం పెను సమస్యగా ఉండేదని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, ఒకప్పుడు నక్సలైట్ల హింసతో వణికిపోయిన ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని వివరించారు. “గతంలో రెడ్ కారిడార్లుగా పేరుపొందిన ప్రాంతాలు ఇప్పుడు గ్రోత్




కారిడార్లుగా రూపాంతరం చెందుతున్నాయి” అని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద జరిగిన పోలీసు సంస్మరణ దినోత్సవంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. 1959లో లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సైనికుల దాడిలో ప్రాణాలు అర్పించిన 10 మంది పోలీసుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మావోయిజాన్ని అంతం చేయడంలో పోలీస్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, స్థానిక యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్న తీరు ప్రశంసనీయమని కొనియాడారు. వారి అవిశ్రాంత కృషి వల్లే ఈ సమస్య చరిత్రగా మిగిలిపోతోందని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో పోలీసు బలగాల ఆధునికీకరణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజ్‌నాథ్ తెలిపారు. వారికి అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్లు, నిఘా వ్యవస్థలు, ఫోరెన్సిక్ ల్యాబ్‌ల వంటి సాంకేతికతను అందిస్తున్నామని చెప్పారు. బలమైన పోలీసు వ్యవస్థతోనే బలమైన దేశ నిర్మాణం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

# ఎన్డీఏ గెలిస్తే.. బిహార్ సీఎం ఎవరు?

బిహార్ శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతోంది. మొదటి దశ పోలింగ్‌కు సరిగ్గా 15 రోజుల సమయం మాత్రమే ఉంది. ప్రధాన కూటములు ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ గెలుపు వ్యూహాల్లో మునిగితేలుతున్నాయి. ఒకవేళ ఎన్డీఏ గెలిస్తే ముఖ్యమంత్రి పీఠం ఎవరు అధిష్టిస్తారనే అనుమానం తాజాగా మొదలయింది. బిహార్‌కు అత్యధిక కాలం సీఎంగా సేవలు అందించిన 74 ఏళ్ల నితీశ్ కుమార్‌కు మరో చాన్స్ ఉంటుందా, లేదా అనే చర్చ నడుస్తోంది. నితీశ్ మద్దతుదారులు మాత్రం ఆయనే మళ్లీ సీఎం అంటూ కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు. తాజా ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలిస్తే, ఎవరు సీఎం అవుతారనే దానిపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో నితీశ్ భవితవ్యంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక టీవీ షోలో అమిత్ షా మాట్లాడుతూ.. “నితీష్ మా ఎన్నికల ప్రచారానికి నాయకత్వం వహిస్తారు. ఎన్డీఏ కూటమిలోని భాగస్వామ్య పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు ముందుగా తమ తమ పార్టీ నాయకులను ఎన్నుకుంటారు. తర్వాత వారు కలిసి కూర్చుని తదుపరి ప్రభుత్వానికి ఎవరు నాయకత్వం వహించాలో నిర్ణయిస్తారు” అని అన్నారు.

### నితీశ్‌కు బీజేపీ ధోకా

అమిత్ షా వ్యాఖ్యలను ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మార్చుకున్నాయి. నితీశ్ కుమార్‌కు బీజేపీ ధోకా ఇవ్వడం ఖాయమన్నట్టుగా ప్రచారం మొదలు పెట్టాయి. నితీశ్ మరోసారి సీఎం కాలేరని అమిత్ షా స్పష్టంగా చెప్పారని పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీ ఎక్స్ లో ఓ వీడియో పోస్ట్ చేసింది. కాంగ్రెస్ మాటలను నమ్మవద్దని ఎక్స్‌లో బీజేపీ వీడియో షేర్



చేసింది. అమిత్ షా మాటలను కాంగ్రెస్ పార్టీ వక్రీకరించిందని, స్వప్రయోజనాల కోసం బిహార్ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని కమలనాథులు కౌంటర్ ఇచ్చారు.

### షాకు చిరాగ్ మద్దతు!

అమిత్ షాకు మద్దతుగా బీజేపీ కీలక మిత్రుడు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడడం ఆశ్చర్యం కలిగిస్తోంది. “ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రిని ఎన్నుకునే సాధారణ ప్రక్రియ గురించి అమిత్ షా ప్రస్తావిం చారు. ఐదు పార్టీలతో కూడిన మా కూటమిలో గెలిచిన ఎమ్మెల్యేలు తమ నాయకుడిని ఎన్నుకుంటారు. ఈ ప్రక్రియను గౌరవించాలి” అని అన్నారు. కాగా, సీట్ల పంపిణీ వ్యవహారంలో చిరాగ్ గట్టిగా పట్టుబట్టి లోక్ జన్ శక్తి పార్టీకి 29 సీట్లు సాధించుకున్న సంగతి తెలిసిందే.

### ముందే ప్రకటించాలి

హిందుస్తానీ అవామ్ మోర్చా వ్యవస్థాపక అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ మాత్రం భిన్నంగా మాట్లాడారు. కూటమిలో క్లారిటీ, యునిటీ కోసం ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నికలకు ముందే ప్రకటించాలన్నారు. ఎన్డీఏ ముఖ్యమంత్రి నితీశ్ కుమారే అంటూ రాష్ట్రీయ లోక్‌మంచ్ ?? జాతీయ అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా ప్రకటించారు. నితీశ్ నాయకత్వంలో ఎన్నికల్లో గెలుస్తామని, మళ్లీ అధికారంలోకి వస్తామని మీడియాతో అన్నారు.

### పీకే జోస్యం ఫలిస్తుందా?

నితీశ్ కుమార్‌కు ఈసారి అధికార యోగం లేదని జన్ సురాజ్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ చెబుతూ వస్తున్నారు. జేడీయూకి పరాభవం తప్పదని, 25 సీట్లు కూడా రావని ఆయన అంటున్నారు. శారీరకంగా అలసిపోయి, మానసికంగా బలహీనపడిన నితీశ్ కుమార్ రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపించలేరని పేర్కొన్నారు. జేడీయూ సంప్రదాయ ఓట్లకు జన్ సురాజ్ పార్టీ గండి కొడుతుందని ప్రశాంత్ కిశోర్ అంచనా వేస్తున్నారు.

### నల్లేరు మీద నడక కాదు

బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్డీఏ ఫేస్‌గా నితీశ్ కుమార్ ప్రస్తుతం ఉన్నప్పటికీ తర్వాత పరిస్థితుల గురించి అమిత్ షా సూచనప్రాయంగా వెల్లడించడంతో చర్చ మొదలైంది. ఒకవేళ ఎన్డీఏ కూటమి మెజారిటీ స్థానాలు సాధించి, జేడీయూకు తక్కువ సీట్లు వస్తే నితీశ్‌కు సీఎం పదవి కట్టబెడతారా, లేదా అనే దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నవంబర్ 14న వెలువడే ఎన్నికల ఫలితాలపై నితీశ్ భవితవ్యం ఆధారపడి ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# ఈ పండుగ సీజన్‌లో రికార్డు అమ్మకాలు..
# చరిత్ర సృష్టించిన భారత రిటైల్ మార్కెట్

**న్యూఢిల్లీ :** ఈ ఏడాది దసరా, దీపావళి పండగ సీజన్‌లో భారత రిటైల్ మార్కెట్ సరికొత్త చరిత్ర సృష్టించింది. దేశవ్యాప్తంగా వస్తువులు, సేవల రూపంలో కలిపి ఏకంగా రూ.6 లక్షల కోట్లకు పైగా వ్యాపారం జరిగినట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. దేశ రిటైల్ చరిత్రలోనే ఒక పండగ సీజన్‌లో ఈ స్థాయిలో టర్నోవర్ నమోదు కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) పరిశోధన విభాగమైన సీఏఐటీ రీసెర్చ్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ సొసైటీ మంగళవారం ఈ వివరాలను విడుదల చేసింది. ఈ ఏడాది నవరాత్రుల నుంచి దీపావళి వరకు జరి గిన మొత్తం వ్యాపారం సుమారు రూ.6.05 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇందులో వస్తువుల అమ్మకాలు రూ.5.40 లక్షల కోట్లు కాగా, సేవల రంగంలో మరో రూ.65,000 కోట్ల వ్యాపారం జరిగింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.4.25 లక్షల కోట్ల అమ్మకాలతో పోలిస్తే ఇది ఏకంగా 25 శాతం అధికం. పలు కీలక వస్తువులపై జీఎస్టీ రేట్లు తగ్గించడం ఈ భారీ అమ్మకాల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచింది. స్వీట్లు, గృహాలంకరణ వస్తువులు, రెడీమేడ్ దుస్తులు, పాదరక్షలు వంటి వాటిపై పన్నుల భారం తగ్గడంతో ధరలు అందుబాటులోకి వచ్చాయని, వినియోగదారుల నుంచి కొనుగోలు శక్తి పెరిగిందని సర్వేలో తేలింది. జీఎస్టీ తగ్గింపు వల్లే తమ అమ్మకాలు పెరిగాయని సర్వేలో పాల్గొన్న 72 శాతం మంది వ్యాపారులు అభిప్రాయపడ్డారు. పండగ సీజన్ సృష్టించిన ఈ జోష్‌తో లాజిస్టిక్స్, రవాణా, ప్యాకేజింగ్, డెలివరీ వంటి రంగాల్లో దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభించినట్లు గణాంకాలు చెబుతున్నాయి.



ఇక, మొత్తం అమ్మకాల్లో దాదాపు 85 శాతం వాటా రిటైల్ మార్కెట్ ద్వారానే జరగడం విశేషం. గ్రామీణ, పాక్షిక పట్టణ ప్రాంతాల నుంచి కూడా కొనుగోళ్ల మద్దతు లభించింది. మొత్తం అమ్మకాల్లో ఈ ప్రాంతాల వాటా 28 శాతంగా ఉంది. "ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయక త్వంలో ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో 2025 దీపావళి ఒక మైలురాయిగా నిలిచింది" అని సీఏఐటీ ఒక ప్రకటనలో పేర్కొంది. సంప్రదాయం, సాంకేతికత, భారతీయ వాణిజ్యంపై నమ్మకానికి ఈ విజయం ప్రతీక అని వ్యాఖ్యానించింది.

## మల్లోజలకు వార్నింగ్

**న్యూఢిల్లీ :** ఇటీవల జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టు నేతలు మల్లోజుల వేణుగోపాల్, ఆశన్నలకు మావోయిస్టు పార్టీ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. వారిని క్షమించేది లేదని, కఠినంగా శిక్షించి తీరుతామని స్పష్టం చేసింది. ఇదే సమయంలో, ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈ నెల 24న దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిస్తూ మరో ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరిట ఓ లేఖ విడుదలైంది. పార్టీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వేణుగోపాల్, ఆశన్నలు తీవ్రమైన నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని ఆ లేఖలో ఆరోపించారు. “విప్లవోద్యమానికి ద్రోహం చేసిన మల్లోజుల, ఆశన్నలకు అమరుల సాక్షిగా శిక్ష తప్పదని శపథం చేస్తున్నాం. వారి చర్యలను పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది” అని లేఖలో పేర్కొన్నారు. ఈ కుట్ర ‘ఆపరేషన్ కగార్’తో మొదలైందని వారు ఆరోపించారు. మరోవైపు, మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో మరో లేఖ విడుదలైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం ‘ఆపరేషన్ కగార్’ పేరుతో యుద్ధం చేస్తున్నాయని, మావోయిస్టులను హత్య చేస్తున్నా యని ఆ లేఖలో విమర్శించారు. ప్రభుత్వ చర్యలకు నిరసనగా ఈ నెల 23 వరకు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని, 24వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయా లని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

## వారంలోగా ఆ పని పూర్తిచేయండి..
## అధికారులకు కర్ణాటక సీఎం ఆదేశాలు



బెంగళూరులో రోడ్ల దుస్థితి గురించి, ట్రాఫిక్ సమస్యల గురించి కొంతకాలంగా కర్ణాటక సర్కారుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బయోకాన్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ వంటి ప్రముఖులు ఈ సమస్యలను లేవనెత్తారు. ఈ నేపథ్యంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వారం రోజుల లోగా బెంగళూరు రోడ్లపై ఉన్న అన్ని గుంతలను పూడ్చేయాలని సీఎం ఆదేశించారు. నగరంలోని ఐదు కార్పొరేషన్ల పరిధిలోని గుంతల మరమ్మతులకు అక్టోబర్ 31 వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు. గాంధీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో వైట్ టాపింగ్ సహా రోడ్ల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు. బెంగళూరు రోడ్ల సమస్యలపై గ్రేటర్ బెంగళూరు అథారిటీ చీఫ్ కమిషనర్ మహేశ్వర్ రావు, ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ తుషార్ గిరినాథ్ సహా తదితర అధికారులతో చర్చించినట్లు సీఎం తెలిపారు. అయితే ఈ ఏడాది ఎక్కువ వర్షాలు పడడంవల్ల రోడ్లపై పడిన గుంతలను పూడ్చడం ఆలస్యమయ్యిందని పేర్కొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతులు కొనసాగుతున్నాయని, వైట్ టాపింగ్ చేయడంవల్ల రోడ్లు 25 నుంచి 30 ఏళ్లపాటు మన్నికగా ఉంటున్నాయని తెలిపారు.

## జస్టిస్ యశ్వంత్ వర్మ కేసు..
## కన్సల్టెంట్‌గా అడ్వొకేట్ ఉమేష్ సాల్వే

**న్యూఢిల్లీ:** జస్టిస్ యశ్వంత్ వర్మ నోట్ల కట్టల వివాదంలో భాగంగా ఆ కేసును విచారించే జడ్జిల కమిటీకి సహాయం చేయడానికి న్యాయవాది కరణ్ ఉమేష్ సాల్వే కన్సల్టెంట్‌గా నియమితుల య్యారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా.. ఉమేష్ సాల్వేని కన్సల్టెంట్‌గా నియమిస్తూ నిర్ణయం



తీసుకున్నారు. జస్టిస్ వర్మపై అభిశంసన ప్రక్రియలను ప్రారంభించడానికి లోక్‌సభలో మద్దతు ఇచ్చిన తీర్మానం తర్వాత ఈ కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా తాజాగా సదర కమిటీకి న్యాయ సహాయం అందించడానికి కరణ్ ఉమేష్ సాల్వేని కన్సల్టెంట్‌గా నియమించారు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా. జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసించాలన్న ప్రతిపాదనపై ఆగస్టు నెలలో జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో 146 మంది ఎంపీలు సంతకాలు చేశారు. దీనిలో భాగంగా ముగ్గురు సభ్యులతో కూడిన జడ్జిల ప్యానల్‌ను నియమించగా, తాజాగా కరణ్ ఉమేవ్ సాల్వేని కన్సల్టెంట్‌గా నియమించారు. ఈ కమిటీలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మదన్ మోహన్ శ్రీవాస్తవ్, సీనియర్ న్యాయవాది బి.వి. ఆచార్యలు సభ్యులుగా ఉన్నారు.

## విభేదాల వేళ సీఎం,
## డిప్యూటీ సీఎంను కలిసిన కిరణ్ మజుందార్



**బెంగళూరు:** మెట్రోపాలిటన్ సిటీ బెంగళూరులో రోడ్ల దుస్థితిపై ఇటీవల కాలంలో కర్ణాటకలో రాజకీయ దుమారం రేగింది. బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య మాటల యుద్ధం కూడా చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకేను కిరణ్ మజుందార్ మంగళవారం ఉదయం వారి నివాసాలకు వెళ్లి కలుసుకున్నారు. తమ మేనల్లుడి వివాహానికి హాజరు కావాల్సిందిగా ఉభయులనూ ఆహ్వానించినట్టు తెలిసింది. కాగా, తమ మధ్య సమావేశంపై డీకే సామాజిక మాధ్యమం ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. బెంగళూరు పురోగతి, సృజనాత్మక, రాష్ట్ర అభివృద్ధి మార్గాలపై తాము చర్చించినట్టు ఆయన తెలిపారు.

మాటల యుద్ధం

కొద్ది రోజులుగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై కిరణ్ మజుందార్, డీకే శివకుమార్ మధ్య మాటల యుద్ధం సాగుతూ వచ్చింది. బెంగళూరు రోడ్లు, చెత్తతో తాను ఇబ్బందులు పడినట్టు ఒక విదేశీ విజిటర్ చేసిన వ్యాఖ్యలపై మజుందార్ స్పందించడం చర్చనీయాంశమైంది. సవాళ్లను ఎదుర్కొనేందుకు తాము సిద్ధమేనని, అయితే కొందరు వ్యక్తిగత ఎజెండాతో మాట్లాడుతున్నారని డీకే విమర్శలు గుప్పించారు. బీజేపీ హయాంలో ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. అయితే బీజేపీ హయాంలో కూడా తాము ఇదే ప్రశ్న వేసినట్టు మజుందార్ ఆ తర్వాత వివరణ ఇచ్చారు.

# మావోయిస్టులు లొంగిపోయి, జన జీవన స్రవంతిలో కలవాలి

-మొదటిపేజీ తరువాయి

బాధ్యతతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న"పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా ఘనంగా నిర్వహించుకుంటున్నాం అన్నారు. పోలీసు అమరవీరులను స్మరించుకునే రోజు అక్టోబర్ 21కి మహోన్నత చరిత్ర ఉంది. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎందరో పోలీసులు దేశం కోసం ప్రాణ త్యాగం చేశారు. వారందరికీ పేరు పేరునా హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారు. గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం చెందారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారు. మూడు రోజుల కింద నిజామాబాద్ లో సిసిఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీ తో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నాం. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి 16 లక్షల ఎక్స్ గ్రేషియా, పోలీస్ వెల్ఫేర్ నుండి 8 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటాం. 29-06-2008 న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించాం. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణం. ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 ప్రకారం, దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించింది. అదేవిధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందింది. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనం. ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నా. తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన తెలంగాణ పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుంది. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం. ఇందుకోసం పోలీస్ శాఖకు పూర్తి స్వేచ్ఛతోపాటు విస్తృత అధికారాలు ఇచ్చాం. డ్రగ్స్ దందా వెనక ఎంతటి వారున్నా వదిలిపెట్టొద్దు అనే ఆదేశాలను జారీ చేశాం. ఒకప్పటితో పోలిస్తే నేరాల స్వభావం మారుతోంది. సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మార్ఫింగ్ కంటెంట్, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి కొత్త తరహా నేరాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి.

**సైబర్ క్రైమ్ పెరిగింది**

మానవ నేరాలను మించి సైబర్ క్రైమ్ వార్తలు పత్రికల్లో ఎక్కువ కనిపిస్తున్నాయి. టెక్నాలజీ రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెబుతున్న తీరు భేష్. సాంకేతికత వినియోగంలో తెలంగాణ పోలీసులు అందరికంటే ముందంజలో ఉండటం మనకు గర్వకారణం. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు డీజీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేశాం. ఈ విభాగం అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ దేశంలో ది బెస్ట్ గా నిలిచింది. సైబర్ నేరగాళ్లను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసులకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోంది. తీవ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాలు గతంలో రాష్ట్రంలో విస్తృతంగా జరిగేవి. కానీ నేడు పోలీస్ శాఖ చర్యల వల్ల శాంతి నెలకొంది. మావోయిస్టు ఉద్యమంలో ఉన్న అజ్ఞాత నాయకులను జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటీవల కొందరు మావోయిస్టు కీలక నాయకులు లొంగిపోయిన విషయం మీ అందరికీ తెలుసు. అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసిపోవాలి. దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి. ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతతో పని చేసిన అధికారుల కృషిని మా ప్రభుత్వం గుర్తించింది. పోలీసు శాఖలోని పలు కీలక విభాగాల్లో అర్హత కలిగిన మహిళా ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోంది. పోలీసు ఉద్యోగమంటే కత్తి మీద సాము వంటిదే. పోలీసులకు ప్రతి క్షణం పరీక్షే, ప్రతి దినం పోరాటమే. ఒకవైపు నేరాల అదుపు, మరోవైపు నేరాల విచారణ, ట్రాఫిక్ నియంత్రణ, పగటి గస్తీ, రాత్రి గస్తీ, బందోబస్తు, ఎఎఖ రక్షణ.. ఇలా సవాలక్ష బాధ్యతలతో విరామం లేకుండా పని చేస్తూ మనమందరం ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితాలను త్యాగం చేస్తుంటారు. ఇంతటి కఠినమైన సవాళ్లతో బాధ్యతలు నిర్వర్తిస్తున్న పోలీసులకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 16 వేల మంది కానిస్టేబుల్స్, ఎస్ఐలను రిక్రూట్ చేసింది. రాజకీయ జోక్యం లేకుండా పోలీసులు స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే పరిస్థితులు కల్పించాం. సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం. విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం. మెడికల్ సీట్లలోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం. తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్ గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు. సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఆ బాధ్యతతోనే పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాం. అందులో భాగంగా పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించాం. ఇందులో 50 శాతం సీట్లు పోలీస్ సిబ్బంది పిల్లలకు, మిగతా 50 శాతంసాధారణ పౌరుల పిల్లలకు కేటాయించాం. ఒలంపియన్, బాక్సర్ నిఖత్ జరీన్, వరల్డ్ కప్ విన్నర్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ కు డీఎస్పీగా ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ పోలీసుల ప్రతిష్టతను పెంచాం. పోలీస్ శాఖ గౌరవం పెరిగితే రాష్ట్ర ప్రతిష్ట పెరుగుతుంది. పోలీస్ శాఖ ఇదే పనితీరును కొనసాగిస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నాను. పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక విలువలు పాటించడం పోలీసింగ్ కు మూల స్థంభాలు. ఇవే సమాజాన్ని పోలీసులకు దగ్గరికి చేయడంతోపాటు పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందిస్తాయి. కాబట్టి పోలీసులు తమ వృత్తి నిర్వహణలో వీటిని పాటించడానికి ప్రయత్నించాలి. ప్రజల సమస్యల పరిష్కారం, నేరాల నిరోధం, పోలీస్ శాఖపై నమ్మకం పెంచేలా మీ బాధ్యతలు ఉండాలి. సమాజానికి దగ్గరగా ఉండే పోలీసింగ్ మోడల్ ను అనుసరించాలి. ముఖ్యంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అనేవి అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశం. సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిన ఈ కాలంలో పోలీసుల ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి. 'ఫ్రెండ్లీ పోలీసింగ్' అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే, చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల హక్కులను కాపాడుతూ, వారి సమస్యలను తెలియజేసేందుకు చేపట్టే నిరసన కార్యక్రమాలకు పోలీసులు అనుమతి ఇస్తూనే, ఈ సందర్భంలో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎంతో సున్నితంగా వ్యవహరించాలి. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని' సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# బీసీ ఉద్యమానికి అండగా... వ్యూహం రచిస్తున్న బీఆర్ఎస్

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే.. ఆ పార్టీ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన పార్టీ. అయితే.. అప్పటి పేరు తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్). ఇప్పుడది బీఆర్ఎస్. స్వరాష్ట్ర సాధన కోసం పార్టీ ప్రజలను ముందుండి నడిపించింది. చివరకు ప్రజల కలలు నెరవేరి స్వరాష్ట్ర కల సాకారమైంది. ఆ పార్టీ అధికార పగ్గాలు చేపట్టి అప్రతిహతంగా పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించింది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కొన్నా ళ్ల ఆటుపోట్లు ఎదుర్కొన్న గులాబీ శ్రేణు లు తాజాగా బీసీ కోటా ఉద్యమం తెరమీదకు వచ్చిన తర్వాత మళ్లీ పుంజుకునే ప్రయత్నాలు చేస్తున్నది. బీసీలు 42 శాతం రిజర్వేషన్ కోసం చేస్తున్న ఉద్యమంలో ముఖ్యభూమిక పోషించి వచ్చే ఎన్నికల్లో విజ యానికి బాటలు వేసుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నది. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థుల సమస్యలు, కోల్పోతున్న నదీ జలాల హక్కుల వైఫల్యాలను తిరిగి ప్రజలకు వివరించాలని, తద్వారా మళ్లీ ప్రజల మద్దతు కూడగట్టే దిశగా అడుగులు వేస్తున్నది. కేవలం ఎన్నికల రాజకీయాలకే పరిమితం కాకుండా ఉద్యమాల రూపంలో తిరిగి ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణను రూపొందిస్తుంది. తద్వారా పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని చూస్తున్నది. నాడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నాటి టీఆర్ఎస్ (ప్రసుతం బీఆర్ఎస్) ఆవిర్భావానికి కారణమైంది. ప్రజల ఆశ లు, ఆత్మగౌరవం, స్వపరిపాలన అనే నినాదాలతో ప్రారంభమైన ఆ ఉద్యమం ఒక పార్టీని మాత్రమే కాకుండా, ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే బీఆర్ఎస్ అధికారానికి దూరమైనా, ప్రజాఉద్యమాల ద్వారా మళ్లీ ప్రజల నాడిని తాకే ప్రయత్నం చేస్తోంది. దానికి బీసీ ఉద్య మం వేదిక కానున్నది. బీసీ ఉద్యమం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చైతన్యాన్ని తీసుకొస్తున్నది. రిజర్వేషన్, ప్రాతినిధ్యం, కుల గణన వంటి అంశాలపై బీసీ వర్గాల్లో పెరుగుతున్న అసంతృప్తి ఒక కొత్త సామాజిక శక్తిగా రూపుదిద్దుకుంటోంది. ఈ పరిణామాలను సానుకూల దిశగా మల్చుచుకునే అవకాశం ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వచ్చింది. గతంలో ఉద్యమాలను ముందుండి నడిపించిన అనుభవం బీఆర్ఎస్ పార్టీకి ఒక మార్గదర్శకంలా ఉపయోగపడుతుంది. నాడు తెలంగాణ కోసం చేసిన పోరాటం ద్వారా రాష్ట్ర ప్రజలను బీఆర్ఎస్ ఏకం చేసింది. ఇప్పుడు బీసీల హక్కుల కోసం ఉద్యమం కూడా అదే వైఖరిని అవలంబించనున్నది. సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోటా అమలు చేస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారం చేపట్టాక బీసీ కోటా అమలుకు బిల్లు చేసింది. ఆ చట్ట సవరణ చేయడంలో బీజేపీ నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నది. కోటా అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని బీసీలు భావిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణనలో గందరగోళం, నిబంధనల అమలులో తడబాటు, రాజకీయ ప్రాతినిధ్యంలో నిర్లక్ష్యం.. బీసీ వర్గాల్లో తీవ్రమైన అసంతృప్తి వచ్చింది. ఆ రెండు పార్టీలకు ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా తనకు అనుకూలంగా మార్చుకుంటున్నది. మళ్లీ రాజకీయంగా పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ప్రతిపక్షాల వైఫల్యాన్ని పరిగణనలోకి తీసుకుని బీసీ వర్గాల అసంతృప్తిని మద్దతుగా మార్చడం, ప్రజా సమస్యలను తన ప్రత్యేక గుర్తింపుగా ప్రజల ముందుకు తీసుకురావడమే ప్రధాన వ్యూహంగా అడుగులు వేస్తుంది స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేదనే అభిప్రాయం ప్రజానీకంలో ఉంది. ఈ అభిప్రాయం బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారుతున్నది. రాష్ట్రాన్ని పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ బీసీ రిజర్వేషన్ల అమలుకు పలు ప్రయత్నాలు చేసింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో కూడా సంప్రదింపులు జరిపింది. తర్వాత పరిణామాల్లో కోటా అమలు పెండింగ్‌లో పడింది. ఆ పార్టీ మొదటి నుంచీ బీసీలకు ప్రాధాన్యమిస్తూ వస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక ప్రాతినిధ్యం కల్పించడం, బీసీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం వంటి నిర్ణయాలు బీసీల్లో ఆ పార్టీకి విశ్వసనీయతను పెంచాయి. బీసీ రిజర్వేషన్ల అంశం తెరపైకి వచ్చాక రాష్ట్రంలో మరోసారి రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కులగణన, రిజర్వేషన్ పరిమితులు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై అసంతృప్తి నేపథ్యంలో బీసీ సమాజం తిరిగి బీఆర్ఎస్ వైపు చూడే అవకాశాలు పెరుగుతున్నాయి. రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ కొత్త ఆయుధాలుగా మార్చుకునే సూచనలు కనిపిస్తున్నాయి. గతంలో బీసీలకు ప్రత్యేక గుర్తింపు, పథకాలు, రాజకీయ అవకాశాలు ఇచ్చిన పార్టీగా బీఆర్ఎస్ తన బలాన్ని మళ్లీ గుర్తు చేయాలనే యత్నంలో ఉంది. బీసీ ఉద్యమం ఇప్పుడు కేవలం సామాజిక డిమాండ్ మాత్రమే కాకుండా బీఆర్ఎస్ రాజకీయ పునరుద్ధరణకు దారితీయగల అవకాశంగా మారింది. ఈ అవకాశాన్ని సరిగ్గా వినియోగించుకుంటే బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం వస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుతెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ప్రస్తుతం ఒక స్పష్టమైన వ్యూహాన్ని ప్రదర్శిస్తున్నది. రాష్ట్ర మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. కేవలం ఎన్నికల సమయం మాత్రమే కాకుండా ప్రజా సమస్యలను పట్టించుకుని, పరిష్కారానికి గళమెత్తడం, సామాజిక ఉద్యమాలను పార్టీ బలంగా మార్చుకునే దిశగా అడుగులు వేస్తున్నది. ప్రజల ఆవేదనను సానుకూలంగా మార్చుకుంటూ మళ్లీ ప్రజల మద్దతు పొందే అవకాశాన్ని పెంచే ప్రయత్నం చేస్తుంది. దీంతోపాటు పాలక పక్షాల వైఖరి, ప్రభుత్వ నిర్లక్ష్యం, అన్ని వర్గాల అసంతృప్తి బీఆర్ఎస్‌కు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతున్నాయి. ప్రజాఉద్యమాల నుంచి వచ్చిన సామాజిక చైతన్యాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని, కేడర్‌ను ఉత్సాహపరిచి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు గులాబీ శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నాయి.

## సీఎం వద్దే హెూంశాఖ.. పోలీసులకే రక్షణ లేదు

**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే హెూంశాఖ ఉన్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవని ఘాటు విమర్శలు చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. ప్రభుత్వంలోని పెద్దలు గుండాల మాదిరిగా ప్రవర్తిస్తున్నారు. పోలీసులకే రక్షణ లేకుండా పోయింది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు దీపావళి సందర్భంగా హైదరాబాద్‌లోని భాగ్యలక్ష్మి ఆలయంలో అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, హరీష్ రావు మాట్లాడుతూ.. ఒక రౌడీషీటర్.. పోలీసును హత్య చేసిన ఘటన రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో బహిర్గతం చేసింది. పోలీసులకే రక్షణ లేకపోవడమేంటి?. ముఖ్యమంత్రి దగ్గర హెూమ్ శాఖ ఉన్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవు. కానిస్టేబుల్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి. ప్రభుత్వంలోని పెద్దలు గుండాల లాగా ప్రవర్తిస్తున్నారు. పోలీసులకే రక్షణ లేకుండా పోయింది. పారిశ్రామికవేత్తలకు తుపాకులు పెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడేది వాస్తవం కాదా?. మంత్రి కొండా సురేఖ కుటుంబ సభ్యులే అంత ఓపెన్‌గా మాట్లాడుతుంటే.. ఇంకా తప్పు జరగలేదని ఎవరు భావించాల్సి ఉంటుంది?. ఈ అంశంపై సిట్ విచారణ చేపట్టాలి. పెట్టుబడిదారులను బెదిరించి.. గన్ కల్చర్ చేపట్టి వాటాలు పంచుకుంటున్నారు. మేము అగ్రికల్చర్‌ను తీసుకొస్తే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గన్ కల్చర్‌ను తీసుకొచ్చింది అంటూ ఘాటు విమర్శలు చేశారు.

## జీవన్ రెడ్డి ఆరోపణలపై అధ్యయనం చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

పాటించాలన్నారు. కొండా సురేఖతో మాట్లాడమని సీఎం రేవంత్ ఆదేశించారని.. ముఖ్యమంత్రికి మంత్రులందరూ సమానమేనని స్పష్టం చేశారు. సురేఖకు ఉన్న ఇబ్బందులను ముఖ్యమంత్రితో చెప్పానని.. తన కూతురు పొరపాటున మాట్లాడిందని కొండా దంపతులు విచారం వ్యక్తం చేశారని తెలిపారు. ఇక నుండి ఏ సమస్య ఉన్నా తనకే చెప్పమని సురేఖతో సీఎం రేవంత్ చెప్పారని వివరించారు. పార్టీలో ఉన్న సమస్యలను క్రమశిక్షణ కమిటీ పరిష్కరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో సమస్యలను చాలా పెద్ద మనసుతో పరిష్కారం చేసుకుంటామని చెప్పారు. తనను హలాల్ చేసి రోజుకింత ఎందుకు చంపేస్తున్నారు? అంటూ సోమవారం జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేసారి చంపండంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందు అసహనం వ్యక్తం చేశారు. కమిటీలు, కాంట్రాక్టులు బీఆర్ఎస్ నుంచి వచ్చినవారికే ఇస్తున్నారని మండిపడ్డారు. తాము వలసదారులమేమీ కాదని ఆగ్రహించారు. తాము కాంగ్రెస్ కౌలుదారులం కాదని.. పట్టాదారులమంటూ వ్యాఖ్యానించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై జీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'వాడెవడు అసలు మా మీద పెత్తనం చెలాయించడానికి? మేము చెప్తే అభివృద్ధి చేయడం లేదు! ఫిరాయింపు ఎమ్మెల్యేల మాటలు వింటున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు అడిగితేనే అభివృద్ధి చేస్తాం అని బోర్డు పెట్టుకున్నారా?' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## జూబ్లీహిల్స్‌లో ఆ మూడు కుటుంబ పార్టీలకు బుద్ధి చెప్పాలి: కిషన్‌రెడ్డి




**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కుటుంబ పార్టీలకు ప్రజలకు బుద్ధిచెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్ మజ్లిస్ పార్టీలు ఒక్కటై రాజకీయాలు చేస్తున్నాయన్నారు. భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నామినేషన్ ర్యాలీలో కేంద్రమంత్రి బండి సంజయ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావుతో కలిసి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడారు. "జూబ్లీహిల్స్ అంటే ఎంతో అభివృద్ధి చెందిన, ధనవంతులు ఉండే ప్రాంతం అనుకుంటాం. రోడ్లు బాగుంటాయి అని భావిస్తాం. కానీ.. ఎక్కడ చూసినా చెత్త, మురుగునీరు ఉంటోంది. సరైన రోడ్లు, వీధి లైట్లు ఉండవు. హైదరాబాద్‌ను లండన్, వాషింగ్టన్, సింగపూర్ చేస్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌస్‌లో ఉన్నారు. ఇక్కడి ప్రజలకు మాత్రం డ్రైనేజీ సమస్యలు, ఇతర ఇబ్బందులు మిగిలాయి. జాబ్ క్యాలెండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఉద్యోగాలు ఎక్కడ? కాంగ్రెస్ అభ్యర్థిని మజ్లిస్ కార్యాలయం దారుస్సలాంలో నిర్ణయించారు. కాంగ్రెస్ అభ్యర్థి మజ్లిస్ నేతల ఆశీస్సులు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంత దారుణంగా వ్యవహరిస్తోంది. మజ్లిస్ పార్టీ దోపిడీ, దౌర్జన్యాల కారణంగా నగరంలో ఎలాంటి పరిస్థితి ఉందో అందరికీ తెలుసు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి పక్కన మజ్లిస్ చేరి ప్రజలపై పెత్తనం చేస్తోంది. అందుకే ఆ మూడు పార్టీలకు ప్రజలకు బుద్ధి చెప్పాల్సిన అవసరముంది. భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డిని గెలిపించాలి" అని కిషన్‌రెడ్డి కోరారు.

## సీఎంగా ఆయనకే మద్దతు

-మొదటిపేజీ తరువాయి

ఉందనే ప్రశ్నకు.. కాంగ్రెస్ పార్టీకి 18.75 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు.. గులాబీ పార్టీకి అనుకూలంగా 32.44 శాతం మంది, బిజెపికి 3.12 శాతం మంది అనుకూలంగా



సమాధానం చెప్పారు. తెలియదు, చెప్పలేమనే సమాధానాన్ని 12.5 మంది చెప్పారు..తెలంగాణ రాష్ట్రంలో తదుపరి ముఖ్యమంత్రిగా ఎవరు ఉండాలనే ప్రశ్నకు రేవంత్ రెడ్డికి అనుకూలంగా 20.3 శాతం మంది, కెసిఆర్ కు 66.66 శాతం మంది, బండి సంజయ్ కి 7.29 శాతం మంది, కిషన్ రెడ్డికి అనుకూలంగా 1.29 శాఖ మంత్రి అనుకూలంగా సమాధానం చెప్పారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీల వారీగా చూసుకుంటే కాంగ్రెస్ పార్టీకి 50.65 శాతం, గులాబీ పార్టీకి 32.46%, బీజేపీ కి 11.99 శాతం, హెచ్ వై సీ కి 1.03 శాతం, ఇతరులు 1.8%, నోటాకు 2.8 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు..మొత్తంగా ఈ సర్వేలో కేసీఆర్ పరిపాలన కాలంలో సంక్షేమం, అభివృద్ధి పై ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. ఇదే క్రమంలో మాగంటి సునీత పై సానుభూతి ఉన్నప్పటికీ.. ఎందుకనో ప్రజలు ఓటు వేయడానికి నిరాకరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కాలంలో ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నప్పటికీ.. నవీన్ యాదవ్ గతంలో పోటీ చేసి రెండుసార్లు ఓడిపోయిన నేపథ్యంలో సానుభూతి, సామాజిక సేవా కార్యక్రమాల వల్ల ఆయనను ప్రజలు ఆమోదిస్తున్నారు. ఆయన ఈ నియోజకవర్గంలో కులాలతో సంబంధం లేకుండా ప్రజలతో మమేకమయ్యారు. అనేక కార్యక్రమాలు చేపట్టారు.. వాస్తవానికి నవీన్ యాదవ్ కాకుండా మరొకరు గనుక పోటీలో ఉండి ఉంటే కచ్చితంగా కాంగ్రెస్ ఓడిపోయేదని.. కేవలం ఆయన వ్యక్తిగత చరిష్మా వల్ల మాత్రమే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని విశ్లేషకులు అంటున్నారు. స్థూలంగా నవీన్ యాదవ్ ఈ నియోజకవర్గంలో 30 నుంచి 36,000 వరకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించే అవకాశాలున్నట్టు ఆర్ఆర్ పొలిటికల్ సర్వేస్ సంస్థ సర్వేలో తేలింది.

## సంపాదకీయం

# వ్యవస్థలో పాతుకపోయిన కుల వివక్ష

అత్యున్నత అధికార పీఠాలు అణగారిన వర్గాలకు అందుబాటులోకి వచ్చినా, సామాజిక వాస్తవికత ఆ పదవులను కూడా వివక్షా క్షేత్రాలుగా మారుస్తోంది. ఈ అధికార–సామాజిక వైరుధ్యం భారత ప్రజాస్వామ్యంలో సామాజిక న్యాయ సాధనకు సవాలుగా పరిణమించి అణగారిన వర్గాల ప్రతీకార ఆవశ్యకతను నొక్కి చెబుతోంది. అణగారిన వర్గాలు కేవలం పదవులను పొందడం మాత్రమే కాకుండా, ఆ పదవుల ద్వారా వ్యవస్థాగతమైన వివ క్షను సమూలంగా ఎదుర్కొనే చట్టబద్ధమైన అధికారా న్ని సాధించాలని. అలాగే వ్యవస్థీకృత వివక్షను ఎదు ర్కొనేం దుకు రాజకీయ అధికారం, ఏకీకృత శక్తి తప్పనిసరి అని ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు తెలియజేస్తున్నాయి. భారతదేశ 52వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అణగారిన నేపథ్యం నుంచి ఈ అత్యున్నత పదవికి చేరుకున్నారు. ఆయన స్థానాన్ని అంగీకరించలేని కులతత్వ రాజ్యాధికార ఆధిపత్యం ఇటీవల కోర్టు హాలులోనే ఒక న్యాయవాది దాడి చేసేందుకు ప్రయత్నించడం ద్వారా బహిర్గతమైంది. ఈ దాడి న్యాయవ్యవస్థను ధిక్కరించడమే కాక, దీని వెనుక అణగారిన నేపథ్యం పట్ల ఉన్న తీవ్ర పక్షపాతమే దాగి ఉందని స్పష్టమైంది. ఈ ఘటనపై జరిగిన దేశవ్యాప్త చర్చ, సమాజంలో అట్టడుగున ఉన్న కోట్లాది మంది నిస్సహాయ ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న తిరస్కరణకు, అగౌరవానికి ప్రతీకగా మారింది. ఉన్నత పదవిలో ఉన్నప్పటికీ వివక్ష ఎదురైనప్పుడు, అది నిస్సహాయ ప్రజల గళాన్ని ఏకం చేసి, రాజ్యాంగ విలువలకు రక్షణగా నిలబడాల్సిన స్థానంలో సైతం పోరాడవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పింది. ఈ దాడిని అణగారిన నాయకత్వంపై ఆధిపత్య వర్గం చూపే తిరస్కరణగా, న్యాయవ్యవస్థ రాజ్యాంగ సమగ్రతను బలహీనపరిచేందుకు జరిగిన ధిక్కార చర్యగానే చూడాలి. హర్యానా కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి వై. పురాణ్ కుమార్ ఆత్మహత్య ఘటన, ఉన్నత పదవుల్లోని వ్యవస్థీకృత వివక్షకు తిరుగులేని సాక్ష్యం. అణగారిన వర్గానికి చెందిన పూరన్ కుమార్, సీనియర్ అధికారుల నుంచి కులం పేరుతో వేధింపులు, అవమానాలు, తప్పుడు కేసుల బెదిరింపులు ఎదుర్కొన్నట్లు తన ఆత్మహత్య లేఖలో పేర్కొన్నారు. అత్యున్నత పోలీస్ అధికారిగా ఉన్నా, ఆయనను లక్ష్యంగా చేసుకుని వేధింపులు ఆత్మహత్యకు దారితీయడం.. అధికారం అట్టడుగు వర్గానికి చేరినా, దానిపై వివక్ష నీడ పడుతుందనడానికి నిదర్శనం. ఈ సంఘటన, అణగారిన సమాజంలో తీవ్ర ఆగ్రహాన్ని, అభద్రతా భావాన్ని రేకెత్తించింది. పూరన్ కుమార్ కుటుంబానికి న్యాయం జరగాలంటూ దేశవ్యాప్తంగా అణగారిన సంఘాలు ఏకమై నిరసనలు తెలుపడం, నిస్సహాయ ప్రజల గళం ఏకమవడానికి, అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోరాడటానికి కారణమైంది. ఉన్నత పదవిలో ఉన్న అధికారి ఆత్మహత్య, కేవలం పాలనా వైఫల్యం కాదు. ఇది వ్యవస్థీకృత దౌర్జన్యానికి, రాష్ట్ర నైతిక నిర్మాణానికి జరిగిన ఘోర విఘాతంగా విశ్లేషించబడుతోంది. ఈ విషాదం, ఉన్నత స్థానంలో ఉన్న బహుజనుడికి సైతం రాష్ట్ర యంత్రాంగం రక్షణ కల్పించడంలో వైఫల్యం చెందిందని నిస్సహాయులకు స్పష్టం చేసింది. ఈ అంతర్గత వైఫల్యంపై ఉద్యమం తలెత్తింది. గతంలో ఒక మంత్రి పరిస్థితి గంజీల ఈగను గుంజేసినట్లు ఉండేది. ఇప్పుడు పీటలపై కుర్చోవడం, కుర్చీ నుంచి లేపడం, ఒక మంత్రిని, తోటి మంత్రి వివక్ష వాఖ్యలు చేయ డం, సదరు మంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలు, మాదిగ వర్గానికి చెందిన నాయకుడైనందునే జరిగాయని అణగారిన సంఘాలు ఆరోపించాయి. ఇలా ఏ కోణంలో చూసినా ఆ వాఖ్యలు మంత్రి పదవిలో ఉన్న తోటి మంత్రిపై చూపిన అగౌరవాన్ని ప్రతిబింబించాయి. అణగారిన సంఘాల ఒత్తిడితో చివరకు తోటి మంత్రి క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఈ ఘటన, తమ ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకోవడానికి, తమ రాజకీయ శక్తిని మరింత పటిష్టం చేసుకోవడానికి నిస్సహాయ ప్రజల గళం ఏకం కావాల్సిన ఆవశ్యకతను మరోసారి గుర్తు చేసింది. ఈ పోరాటంలో వ్యక్తిగత ఆత్మగౌరవం, వర్గ ఆత్మగౌరవంగా రూపాంతరం చెందుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అసెం బ్లీలో అక్బరుద్దీన్ ఒవైసీ నుంచి ఎదుర్కొన్న వ్యాఖ్యలు, అధికారంలో ఉన్నప్పటికీ గిరిజన నేపథ్యం పట్ల ఉన్న చిన్నచూపును ప్రతిబింబించాయని విమర్శకులు అరోపించారు. ఒవైసీ, తాను చెప్పేది సీతక్కకు అర్థం కావడం లేదంటూ, 'ఆమెకు ఉర్దూ, ఇంగ్లీష్ రాదు' అని వ్యంగ్యంగా మాట్లా డడం, గిరిజన ప్రాంతం నుంచి వచ్చిన నాయకురాలిని, ఆమె ఆదివాసీ గుర్తింపును, నేపథ్యాన్ని కించపరిచేలా ఉం దంటూ విమర్శలు వెల్లువెత్తాయి. పోరాటాల ద్వారా ప్రజా జీవితంలోకి వచ్చిన సీతక్కను లక్ష్యంగా చేసుకొని భాషా ప్రాతిపదికన అగౌరవపరచడం, కేవలం వివక్షకి నిదర్శనమని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ ఘటనలు అణగారిన వర్గాల పట్ల వివక్ష ఇంకా కొనసాగుతుందనడానికి ప్రబలమైన సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని వాదిస్తున్నారు. అందుకే వ్యవస్థీకృత వివక్షను ఎదుర్కొనేందుకు రాజకీయ అధికారం, ఏకీకృత శక్తి తప్పనిసరి. కేవలం సంక్షేమం లేదా రిజర్వేషన్లు కాదు. ఇది వ్యవస్థాగత వివక్షను కూలదోసి, రాజ్యాంగ రక్షణను నిజంగా అమలు చేయగలిగే 'బలహీనుల కోసం బలమైన అధికారం' అనే సిద్ధాంతాన్ని భారత రాజకీయాల్లో స్థాపించడం. అణచివేతకు అంతిమ సమాధానంగా, దేశవ్యాప్త సామాజిక ఉద్యమానికి నాంది పలకాలని ఆశిస్తున్నారు. నిస్సహాయ ప్రజల గళం ఏకమై, రాజకీయ అధికారాన్ని తమ రక్షణకు, అభివృద్ధికి వినియోగించుకున్నప్పుడే, రాజ్యాంగ సమానత్వం సంపూర్ణంగా సాకారమవుతుంది.

# విప్లవ జ్వాల అమరజీవి అష్ఫాఖ్

మాతృదేశ విముక్తి పోరాటంలో ప్రాణాలకు తెగించి పోరాడిన యువ విప్లవ కారుల్లో అష్ఫాఖుల్లా ఖాన్ ప్రముఖుడు. వయసుకు మించిన పరిణితితో కేవలం 27 సంవత్సరాలకే నూరేళ్ళ ఖ్యాతినార్జించి, దేశంకోసం ఉరితాడును ముద్దాడిన మేరునగ ధీరుడు. మాతృభూమిని ఆంగ్లేయుల దాస్యశృంఖలాల నుంచి విముక్తం చేయాలనుకున్న క్రమంలో తనత్యాగం వృధా పోదని, మరెందరో త్యాగధనులకు స్ఫూర్తినిస్తుందని నిర్భయంగా ప్రకటించిన సాహస వీరుడు. తనదేశం తప్పకుండా స్వేచ్ఛా వాయువులు పీలుస్తుందని, అతిత్వరలో బానిస సంకెళ్ళు తెగిపోతాయని ధీమాగా పలికిన దేశభక్తుడు. దేశంలోని కోట్లాది మంది ముస్లింలలో దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబాన్ని ఎక్కబోతున్న మొట్ట మొదటి అదృష్టవంతుడిగా గర్వపడుతున్నానంటూ ఉరితాడును ముద్దాడి తానే మేడలో వేసుకున్నధీశాలి. నా దేశ సోదరులారా.! మీరు మొదట భారతీయులు. ఆ తర్వాతే మీమీ మతధర్మాలు. మీరు ఏమతం వారైనప్పటికీ పరస్పరం కలహించుకోకండి. ఐకమత్యంతో ఆంగ్లేయులను ఎదిరించండి. దేశ విముక్తే మన లక్ష్యం కావాలి '. అంటూ దేశంపట్ల బాధ్యతను గుర్తుచేస్తూ కర్తవ్యబోధ చేసిన దార్శనికుడు. ఆంగ్లేయులకు కంటిమీద కునుకు ల్లేకుండా చేసి ముచ్చెమటలు పట్టించిన అష్ఫాఖుల్లాఖాన్ 1900 సంవత్సరం అక్టోబర్ 22 తేదీన ఉత్తర ప్రదేశ్ లోని షాజహాన్‌పూర్ లో జన్మించాడు. మజ్హారున్నీసా, షఫీఖుల్లాహ్ ఖాన్ తల్లిదండ్రులు. ఆరుగురు సంతానంలో అష్ఫాఖ్ చిన్నవాడు. మిషనరీ స్కూల్ లో చదువుకున్నాడు. తల్లి దండ్రులు విద్యావంతులు. తండ్రి షఫీఖ్ పోలీసు శాఖలో ఉద్యోగం చేశాడు. అష్ఫాఖ్ ప్రాథమిక ఇస్లామీయ పరిజ్ఞానమంతా తల్లి వద్దనే నేర్చుకున్నాడు. అష్ఫాఖ్ కు ధార్మిక విద్యలో మంచి శిక్షణ ఇప్పించాలనే ఉద్దేశ్యంతో తల్లిదండ్రులు ఒక ధార్మిక గురువును ఏర్పాటు చేశారు. ఆ పండితుడు కూడా గొప్ప దేశభక్తుడు. ఎట్టి పరిస్థితిలోనూ విదేశీ వస్తువులు వాడేవాడుకాదు. ఆంగ్లేయుల అరాచకాలను, వారి ఆధిపత్య ధోరణిని అష్ఫాఖ్ కు విడమరచి చెప్పేవాడు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి విముక్తి కల్పించడం గొప్ప పుణ్యకార్యమని, వారికి సహకరించినా, వారితో స్నేహం చేసినా నరకం రుచి చవిచూడాల్సి ఉంటుందని చెప్పేవాడు. గురువు మాటలు అష్ఫాఖ్ ను అమితంగా ప్రభావితం చేశాయి. స్వయంగా తల్లికూడా విద్యాధికురాలు కావడంతో పిన్న వయసులోనే అతనికి గొప్ప జ్ఞాన సంపద సమకూరింది. కుటుంబ నేపథ్యం రాజకీయాలకు అతీతమైనా, తన ఆలోచనలు మరోలా సాగేవి. దీంతో అష్ఫాఖ్ ఎప్పుడెప్పుడు విప్లవోద్యమంలోకి దూకాలి, ఎప్పుడు బ్రిటిషర్ల ముష్కర పాలన నుండి దేశానికి విముక్తి కల్పించాలి.. అని కలలు కంటూ ఉండేవాడు. సరిగ్గా ఆసమయంలోనే గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం కూడా ప్రారంభమైంది. విద్యార్థిగా ఉంటూనే అష్ఫాఖ్ ఆ ఉద్యమంలో



పాలు పంచుకున్నాడు. విదేశీ వస్తువులను వాడడం , ఆంగ్ల వస్త్ర ధారణ చేయడం మానేశాడు. విదేశీ వస్తువుల వాడకం ఆంగ్లేయుల బానిసత్వానికి చిహ్నమని, వీటి వాడకం మానేయాలని ప్రచారమే ప్రారంభించాడు. ఈచర్య కుటుంబీకుల్ని కలవర పరిచింది. మిషన్ స్కూల్ ఆయన్ని పాఠశాలనుండి బహిష్కరించింది. అయినా సరే అష్ఫాఖ్ బెదరలేదు, నిరాశ చెందలేదు. ప్రపంచంలోని ప్రభావవంతమైన విప్లవ వీరుల చరిత్రలు చదివి ప్రేరణ పొందేవాడు. తను కుడా వారికి లాగానే మాతృదేశంకోసం పోరాడి చరిత్రలో నిలిచి పోవాలని, దానికోసం తాను ఏమైపోయినా పరవాలేదని దృఢంగా నిర్ణయింకున్నాడు. మిషన్ స్కూల్లో విప్లవ దళ సభ్యుడు, సహ విద్యార్థి రాజారాం కోసం వెదికాడు. కాని అతని జాడ దొరకలేదు. ఇతర విప్లవ దళ సభ్యులను కలుసుకోడానికి ప్రయత్నించి, చివరికి రాంప్రసాద్ బిస్మిల్ ను కలుసుకోగలిగాడు. తనుకూడా అష్ఫాఖ్ కు లాగానే దేశ విముక్తికోసం కలలు గంటూ దేనికైనా సిద్ధమని రంగంలోకి దూకిన విప్లవకారుడు. పదహారణాల సనాతనవాది. ఆర్యసమాజీకుడు. ఒకవైపు అష్ఫాఖ్ సాంప్రదాయ కుటుంబానికి చెందిన ముస్లిం. మరోవైపు సనాతన హిందూ కుటుంబానికి చెందిన ఆర్య సమాజ సభ్యుడైన హిందువు. ఉప్పు, నిప్పు లాంటి పరిస్థితి. చాలాకాలం ఇద్దరి మధ్య సఖ్యత కుదరలేదు. కాని ఇద్దరి లక్ష్యం ఒక్కటే.. బానిస బంధనాలనుండి దేశానికి విముక్తి. ఎవరి ధర్మాలను వారు పాటిస్తూనే దేశం కోసం ఒక్కటై భావితరాలకు ఆదర్శంగా నిలిచిపొయ్యారు. ఇప్పుడు వీరికి ఉద్యమ అవసరాలకోసం పైకం కావాలి. దానికోసం ఒక పథకం ఆలోచించి, ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టాలని నిర్ణయించారు. అందులో భాగంగా 1925 ఆగష్టు 9 వ తేదిన అష్ఫాఖుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ , చంద్రశేఖర్ ఆజాద్ , రాజేంద్ర లాహిరి, రోషన్ సింగ్ లాంటి మరికొందరు విప్లవ మిత్రులతో కలిసి కాకోరీ గ్రామం వద్ద ప్రభుత్వ ఖజానాతో వెళుతున్న రైలును దోపిడీ చేశారు. పట్టుమని పదిమంది కూడా లేని యువకులు ఏకంగా బ్రిటిషోడి ఖజానాకే గురి పెట్టి, రైలునే దోచేయడం ఆంగ్లాధికారులకు తల తీసేసినంతపనైతే, ఉద్యమ కారులకు కొత్త ఉత్సాహాన్ని అందించినట్లయింది. దీంతో ఆంగ్లాధికారులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని సోదాలు ముమ్మరం చేసి, సెప్టెంబరు 26 న రాంప్రసాద్ బిస్మిల్ ను అరెస్టుచేశారు. అష్ఫాఖ్ ఇంటిపైకూడా పోలీసులు దాడిచేశారు. కాని అష్ఫాఖ్ వారికి దొరక్కుండా తప్పించుకున్నాడు. ఎలాగో బనారస్ చేరుకొని పది నెలలపాటు అక్కడే ఒక కంపెనీలో పనిచేశాడు. తరువాత ఇక ఏమాత్రం అజ్ఞాతంలో ఉండలేక దేశానికి ఉపయోగపడాల్సిందేనని, దానికోసం మార్గాలు అన్వేషిస్తూ ఢిల్లీ చేరుకున్నాడు. అక్కడొక మిత్రుడు చేసిన నమ్మక ద్రోహంతో పోలీసులకు పట్టుబడ్డాడు. నయానా భయానా లొంగదీసుకొని మిగతా వారి సమాచారం రాబట్టాలని పోలీసులు ఎంతప్రయత్నించినా అష్ఫాఖ్ ఏమాత్రం భయపడలేదు. చివరికి 1927 డిసెంబర్ 19 వ తేదీన అష్ఫాఖ్ ను ఉరితీయాలని తీర్పు వెలువడింది. ప్రాణత్యాగానికి ఏనాడో సిద్ధపడ్డ అష్ఫాఖ్ , మాతృదేశ విముక్తికోసం ఉరికంబాన్నెక్కబోతున్నందుకు గర్వపడుతున్నానని సగర్వంగా ప్రకటించాడు. ఇంతటి అదృష్టం అందరికీ దక్కదని, ఇన్నికోట్ల మంది ముస్లిం జనాభాలో దేశంకోసం బలిపీఠమెక్కబోతున్న తొలి ముస్లింను తానే అయినందుకు సంతోషంతో పొంగిపోతున్నాని గర్వంగా చెప్పుకున్నాడు. ఉరితాడును పూమాలగా స్వీకరించిన ఈధీశాలి, ' నా మాతృదేశమా.. సదా నీసేవ చేస్తూనే ఉంటా.. ఉరిశిక్షయినా, యావజ్జీవమైనా.. సంకెళ్ళ దరువుతో నీ కీర్తిగానం చేస్తూనే ఉంటా.' అని కవితాత్మకంగా తన దేశభక్తిని చాటిచెప్పాడు. ఆరోజు రానే వచ్చింది. అష్ఫాఖ్ తెల్లవారు ఝామున్నే నిద్రలేచి స్నాన పానాదులు ముగించుకున్నాడు. శుభ్రమైన వస్త్రాలు ధరించాడు. ప్రాతఃకాల ఫజర్ నమాజు (దైవప్రార్థన) ఆచరించాడు. తరువాత ఖురాన్ పారాయణం లో లీనమైపోయాడు. అంతలో జైలు అధికారులు అక్కడికి వచ్చారు. వారిని చూస్తూ పలకరింపుగా, ' ఏర్పాట్లు పూర్తయ్యాయా ? 'అని ప్రశ్నించాడు చిరునవ్వుతో.. 'మన్నించండి, మేము నిమిత్తమాత్రులం' అన్నారు వారు. ' అయ్యో.. ఉద్యోగులుగా మీ ధర్మం మీరు నెరవేర్చారు. ఇందులో మీ తప్పేమీ లేదు.' అంటూ, ఖురాన్ గ్రంథం చేత పట్టుకొని ' దేవా..వచ్చేస్తున్నా..!' అంటూ వధ్యస్థలి వైపుకు కదిలాడు అష్ఫాఖ్ చిరుదరహాసంతో..ప్రాతఃకాల ప్రకృతి మాత ఈతంతంగాన్నంతా చేష్టలుడిగి చూస్తూఉండి పోయింది. అమరజీవి అష్ఫాఖుల్లా ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపొయ్యాయి. కేవలం 27 సంవత్సరాల అతి పిన్నవయస్కుడైన దేశభక్తుడు నిండునూరేళ్ళ జీవితాన్ని పణంగా పెట్టి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచాడు. వందేళ్ళ కీర్తిని మూటగట్టుకున్నాడు. భూప్రపంచం ఉన్నంత వరకు దేశం పట్ల బాధ్యతను గుర్తుచేస్తూ షహీద్ అష్ఫాఖ్ త్యాగం సజీవంగా ఉంటుంది.

# నత్తి జబ్బు కాదు... ఇబ్బందే

నత్తి అనగా అసంకల్పిత పునరుక్తుల ద్వారా ప్రసంగ ప్రవాహమునకు విఘాతం కలిగించే ప్రసంగ లోపం. దీనిలో శబ్దాలు, పదాంశాలు, పదాలు లేదా పదబంధాల యొక్క పొడిగింపు అలాగే అసంకల్పిత నిశ్శబ్ద అంతరాయాలు లేదా నిరోధాలు ఉంటాయి, అందువలన నత్తి ఉన్న వ్యక్తి ధ్వనులను స్పష్టంగా పలకడం సాధ్యం కాదు. ఎవరైనా మాట్లాడే టప్పుడు మాటలు తడబడటం లేదా ముద్ద ముద్దగా మాట్లాడటం, కొన్ని అక్షరాలు సరిగా పలక లేకపోవడం జరుగు తుంటుంది. ఈ విధంగా తరచుగా జరుగు తున్నట్లయితే వారికి నత్తి ఉందని అర్థం. ప్రపంచ నత్తి నివారణ అవగాహనా దినోత్సవమును ప్రతి సంవత్సరం అక్టోబరు 22న జరుపు కుంటారు. 1998, అక్టోబరు 22న 'ఇంటర్నేషనల్ ఫ్లూయెన్సీ అసోసియేషన్', 'ఇంటర్నేషనల్ స్టట్టెరింగ్ అసోసియేషన్', యూరోపియన్ లీగ్ ఆఫ్ స్టట్టెరింగ్ అసోసియేషన్' సంస్థలు సమావేశమై నత్తిపై ప్రజలకు అవగాహన కలిగించటం ద్వారా దానిని నివారించవచ్చని ఒక నిర్ధరణకు వచ్చాయి. అంతే కాకుండా ప్రతి సంవత్సరం అక్టోబరు 22న అంతర్జాతీయ నత్తి నివారణ అవగాహనా దినోత్సవం నిర్వహించాలని పిలుపు నిచ్చాయి. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం పలు దేశాలు, సంస్థలు "నత్తి" నివారణ పట్ల అవగాహనా కార్య క్రమాలు నిర్వహిస్తున్నాయి. మనం మాట్లాడేటప్పుడు అక్షరాలు ఒక దాని తరువాత మరోటి నిర్దిష్ట సమయంలో ఉచ్చరించడం వలన ఇతరులకు ఆ ధ్వనులు స్పష్టంగా వినిపిస్తాయి. ఊపిరితిత్తుల నుండి బయటకు వచ్చేగాలి, స్వరపేటిక లోని స్వరతంత్రుల ప్రకంపనలతో స్వరంగా మారి బయటకు వచ్చే టప్పుడు నాలుక పలు విధాలుగా కదిలించడం వలన అనేక శబ్దాలు ఉచ్చరించ గలుగుతాము. ఈ ప్రక్రియ మొత్తం మెదడు పర్య వేక్షణలో అతివేగంగా జరుగుతూ కొన్ని సెకండ్ల వ్యవధిలోనే పూర్తవు తుంటుంది. అయితే ఈ ప్రక్రియలో ఒక్కోసారి కొన్ని అసమానతలు తలెత్తి స్వరతంత్రులు సరైన సమయానికి తెరచుకోక పోవడం, నాలుక నిర్దిష్ట సమయంలో కదలక పోవడం లేదా నాలుక ఒకే చోట ఎక్కువ సేపు ఉండిపోవడం వలన శబ్దాలు, పదాలు, వాక్యాలు ఆగి ఆగి రావడం లేదా అవే ధ్వనులు మళ్ళీ మళ్ళీ రావడం జరుగుతుంది. పుట్టుకతో వినికిడి సమస్య ఉన్న వారికి మాటలు నత్తిగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. కొంత మందిలో భయం, టెన్షన్, ఇతరులను అనుకరించడం వల్ల, వంశపారంపర్యంగా నత్తి వస్తుంది. కొందరిలో ఒక అక్షరం బదులు ఇంకొక అక్షరం పలుకు తుంటుంది. వీటిని స్పీచ్ థెరపీతో నయం చేయవచ్చు. నేటి రోజుల్లో చిన్న పిల్లలు నత్తినత్తిగా మాట్లాడటం ఒక సాధారణ సమస్యగా మారింది. ముఖ్యంగా ఈ సమస్య 2సంవ త్సరాల నుండి 5ఏళ్ళ మధ్య ఉంటుంది. చిన్న పిల్లలు నత్తి నత్తిగా మాట్లాడటాన్ని ఇంగ్లిష్‌లో స్టామరింగ్ లేదా స్టట్టరింగ్ అంటారు. ఒక పదాన్ని ఉచ్చరించే సమయంలో తొలి అక్షరాన్ని పదే పదే పలుకుతూ ఉండటం, లేదా ఆ పదాన్ని గబుక్కున ఉచ్చరించలేక అదే మాటను మళ్లీ మళ్లీ అంటుం డటం, ఒక్కోసారి మాట ఆగిపోయి ఒక పట్టాన గొంతు పెగిలి బయటకు రాకుండా ఉండటం... ఇవన్నీ స్టామరింగ్ లేదా స్టట్టరింగ్‌లో భాగమే. స్టామరింగ్ అన్నది చాలా సాధారణ సమస్య. నత్తికి చాలా కారణాలు ఉన్నాయి. జన్యుపర మైన, న్యూరో ఫిజియలాజికల్ మార్పుల వల్ల ఒక్కోసారి నత్తి రావచ్చు. నత్తి ఉన్న పిల్లల్లో కొందరికి వినికిడి సమస్య కూడా ఉండవచ్చు. కాబట్టి పై సమస్యలు ఉన్నాయా లేదా అని పరీక్షించడం చాలా ముఖ్యం. పిల్లల మానసిక స్థితిని సరిగ్గా అర్థం చేసుకోకుండా వారిని ఇతరులతో పోల్చిచూడటం, వాళ్లపై ఒత్తిడి పెంచడం వంటి కారణాలతో స్టామరింగ్ ఇంకా ఎక్కువ కావచ్చు. మాటలు నేర్చుకునే వయసు పిల్లల్లో స్టామరింగ్ అన్నది చాలా సాధారణంగా కనిపించే సమస్య. అయితే వాళ్లలో వయసు పెరుగుతున్న కొద్దీ సమస్య తగ్గుతూ ఉంటుంది. పిల్లల్లో ఒకవేళ స్టామరింగ్ ఉంటే... ఐదేళ్లు వచ్చేనాటికి 65 శాతం మంది పిల్లల్లో, యుక్తవయసు వచ్చేదానికి ముందుగా 75 శాతం మందిలో ఈ సమస్య తగ్గిపోతుంది. నత్తి బాలికలంటే బాలురలో నాలుగు రెట్లు అధికంగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. 15 మిలియన్ల మందికి నత్తి ఉంటే అందులో అధికంగా పిల్లలే ఉన్నారని అంచనా. రెండు నుంచి ఏడు సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. కొందరిలో అకస్మికంగా నత్తి మాటలు వస్తాయి. కొంతకాలం కొనసాగుతాయి. నత్తిగా మాట్లాడే వారిని ఎగతాళి చేయకూడదు. ఇతరులు ఎగతాళి చేసిన కొద్దీ వారి సమస్య మరింత పెరగగలదు. నత్తి అనేది రోగం కాదు, వీరిలో శారీరకంగా ఎటువంటి సమస్యలూ ఉండవు. అందువలన మందులు శస్త్ర చికిత్సల వలన ఇది నయం కాదు, కాని వారిలో మానసిక ఒత్తిడిని, భయాన్ని తగ్గించే ప్రత్యేక చికిత్సా విధానం ద్వారా నత్తిని నయం చేయవచ్చు. ఈ ప్రత్యేక చికిత్సా విధానంలో మాట్లాడే క్రమంలో స్వరతంత్రులు, నాలుక, పెదవుల కదలికలు, గాలి సరఫరాలోని అసమానతలు సరిచేయడం, వాటిని సమన్వయంతో పని చేయించ గలడం జరుగుతుంది, తద్వారా నత్తి ఉన్నవారు మామూలుగా మాట్లాడ గలుగుతారు. వాస్తవంగా జబ్బు కాదు. ఇబ్బంది మాత్రమే. మాటలు తడబడుతున్నా, ఆగుతూ, సాగుతూ ముక్కలు ముక్కలుగా వస్తున్నా నిపుణులను సంప్రదించాలి. స్పీచ్ థెరపీ చేస్తే నత్తి నూరు శాతం తగ్గుతుంది. వయస్సును బట్టి థెరపీ ఉంటుంది. స్పీచ్ ట్రైనింగ్ ద్వారా సాధారణం గానే మాట్లాడేలా చేయవచ్చు. నత్తి ఉన్న పిల్లలు మాట్లాడు తున్నప్పుడు వాళ్లు చెప్పేది పూర్తిగా వినాలి. వాళ్లను తొందర పెట్ట కూడదు. వాళ్లకు మాట మాట్లాడు తున్నప్పుడు నత్తి వస్తుంటే వాళ్ల తరఫున మనమే మాట్లాడ కూడదు. వాళు మాట్లాడు తుండగా మధ్యలోనే అందుకుని మాట్లాడ కూడదు. వాళ్లు చెప్పదలచు కున్నది పూర్తిగా చెప్పే వరకూ ఆగి వినాలి. వాళ్లను పూర్తిగా మాట్లాడ నిచ్చేలా ప్రోత్సహించాలి. స్పీచ్ ఫ్లుయెన్సీ, స్టామరింగ్ మాడిఫికేషన్ వంటి స్పీచ్‌థెరపీ ప్రక్రియల ద్వారా మంచి ప్రయోజనం ఉంటుంది. చాలా మంది భాషావేత్తలు, వక్తలు ప్రాక్టీస్ ద్వారా నత్తిని జయించిన వారు ఉన్నారు. నత్తిని అధిగమించాలి అనుకున్నవారు ఈఎన్‌టీ నిపుణులను, స్పీచ్ థెరపిస్ట్‌లను సంప్రదించాలి. అదే సమయంలో ఈ సమస్యకు ఇంట్లో కూడా కొన్ని సాధారణ విధానాలు మరియు పద్ధతులను ఉపయోగించి సమస్యను అధిగమించవచ్చు.

## కార్తీక మాసం పరమ పవిత్రం

బతుకమ్మ పండుగ తర్వాత దసరా సరదాలు కూడా అనుభవించాం. దీపావళి వెలుగుల్లో మన ఇంటికి సంతోష తోరణాలు కట్టాం. అక్టోబర్ 21న ఆశ్వయుజ బహుళ అమావాస్యతో మాసం పూర్తి అవుతున్నది. ఈ రోజు (21 అక్టోబర్ 2025) గుజరాతీల సంవత్సరాదిగా పాటిస్తున్నాం. అక్టోబర్ 21న ఆశ్వయుజ మాసం ముగుస్తూ 22 అక్టోబర్ 2025 రోజున పరమ పవిత్ర కార్తీక మాసం మెదలు అవుతున్నది. "కార్తీక మాసం కన్న పరమ పవిత్ర మాసం లేదని, మహావిష్ణువుకు సమానమైన దేవుడు లేడని, వేదానికి సమానమైన శాస్త్రం ఏదీ లేదని, గంగతో సమానమైన తీర్థం లేదని" స్కంద పురాణం పేర్కొంటున్నది. శివారాధన విశిష్టమైన కార్తీక మాసం 22 అక్టోబర్ నుంచి 20 నవంబర్ 2025 వరకు కొనసాగుతుంది. మహిమాన్వితమైన కార్తీక మాసంలో పరమేశ్వరుడిని విశేష భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తాం. దామోదర మాసంగా పిలుచుకునే పండుగగా అశేష భక్తకోటి పారవశ్యంలో మునిగి పూజలు, వ్రతాలు, ఉపవాసాలు, వన భోజనాలతో భక్తి వరదలతో గుడుస్తుంది. కార్తీక మాసంలో సత్యనారాయణ వ్రతాలు, విష్ణుసహస్రనామ పారాయణాలు, లలిత సహస్రనామ పారాయణాలు ఆచరిస్తారు. ఏడాదిలో తొమ్మిదవ నెలలో వచ్చే కార్తీక మాసంలో శివాలయాల్లో రుద్రాభిషేకాలు, రుద్రపూజలు, లక్ష బిల్వదళ పూజలు, అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు లాంటివని విశేషంగా జరుపుకోవడం అనాదిగా వస్తున్నది. శివున్ని పూజించడంతో మరుజన్మ ఉండదని భక్తులు విశ్వసిస్తారు. అశుతోషుడైన పరమ సదాశివుడు కోరిన కోర్కెలను తీర్చి సకల సౌఖ్యాలను కలిగిస్తున్నాడు. కార్తీక మాసంలో పవిత్ర నదిలో స్నానాలు చేయడంతో పాటు 365 ఒత్తులతో దీపారాధనలు చేస్తారు. పరమ పవిత్రంగా భావించే ఉసిరి చెట్టు కింద ఆవు నెయ్యితో దీపం పడతారు. ఈ మాసం దీప దానం చేస్తే చీకట్లు తొలగుతాయని, లక్ష్మీదేవి అనుగ్రహం కలిగి ఆ ఇల్లు సిరి సంపదలతో నిండిపోతుందని ప్రగాఢ విశ్వాసం. తులసి కోటకు పూజలు నిర్వహిస్తారు. పున్నమి వెలుగుల్లో కార్తీక దీపాలను వెలిగించి నదుల్లో, పారే నీటిలో వదులుతారు.

# కల్వకుర్తి బిసి జేఏసి ఆధ్వర్యంలో కొట్టం కోలే కార్యక్రమం





**విజయవంతం చేసిన బిసి నేతలు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కల్వకుర్తి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా బిసీలపై అగ్రవర్ణాల దిష్టి పోవాలి బీసీలకు వెలుగు రావాలని ఆశిస్తూ కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తా లో రాత్రి 7:30 గంటలకు ఈత బరుగుల దుజుమతో కోలెరే కోలే కొట్టం కోలే" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. పండుగ నోములు బిజీ ఒక వైపు నిరంతరం వర్షం ఉన్నా గాని బిసి జేఏసి కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రానికి ఆదర్శంగా కల్వకుర్తి బిసి జేఏసి నిరంతర ప్రోగ్రామ్స్ సంతోషంగా ఉందని ఈ సందర్భంగా కల్వకుర్తి బిసి జేఏసి నేతలు పేర్కొన్నారు.

## కోతులను మహాదేవపూర్ అడవికి తరలింపు




**అగ్నిధార న్యూస్, (రామగుండం):** నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏజెన్సీ సహకారంతో మంగళవారం రామగుండం లో 243 కోతులను బంధించి మహదేవపూర్ అటవీ ప్రాంతంలో వదిలివేసినట్లు అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు ) కమీషనర్ జె. అరుణశ్రీ తెలిపారు.

## దుబాయ్ వ్యాపార వర్గాల తో భేటీ అయిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలనే లక్ష్యంతో పెద్దపల్లి ఎంపీ శ్రీ గడ్డం వంశీకృష్ణ దుబాయ్‌లో ప్రముఖ పెట్టుబడిదారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలు పారిశ్రామిక పెట్టుబడుల కోసం అత్యంత అనుకూలమైన ప్రాంతాలని వివరించారు. బొగ్గు, విద్యుత్, రైల్వే, రోడ్లు వంటి మౌలిక వసతులు ఉన్న ఈ ప్రాంతాల్లో పెట్టుబడులు పెడితే వేలాది మందికి ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని తెలిపారు. అలాగే గనులు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, విద్యుత్ ఉత్పత్తి, ఫుడ్ ప్రాసెసింగ్, ఎడ్యుకేషన్ మరియు హెల్త్ సెక్టార్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు దుబాయ్ వ్యాపార వర్గాలను ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులతో సహకారం కొనసాగిస్తామని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.

## నిత్యవసర సరుకులు అందజేత




**అగ్నిధారన్యూస్ కమన్పూర్** కమాన్పూర్ మండలం, గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ గ్రామానికి చెందినయాదగిరి భాగ్యమ్మ కుటుంబానికి 25 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు. జూలపల్లి గ్రామ పంచాయతి పరిధిలోని ఇరుగురాల ఓదెలు భార్య లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50కిలోల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్ సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, కామ సంతోష్, మచ్చ రాజేశం, కల్లేపల్లి నర్సింగం, ఇరుగురాల పోశం, వెంకటి, మధునయ్య, రాజయ్య, కొమురయ్య, రేణుకుంట్ల మధునయ్య, పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**అగ్నిధార న్యూస్ కమన్పూర్ కమాన్ పూర్ :** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమర వీరుడు సుభాన్ విగ్రహానికి పూల మాలలు వేసి కమాన్ పూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో.. అమర వీరుడు సుభాన్ కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఐ కొట్టె ప్రసాద్, ఏ. ఎస్. ఐ రహీమ్, ఖలీల్, హెడ్ కానిస్టేబుల్ బాబులతో పాటు పోలీస్ సిబ్బంది, ఇర్ఫాన్ అరిషియా, అంజుబ్, ఆఫ్రా, ఫర్హాన్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు కాసు శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో యాదయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి 3000 రూపాయలు, శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 రూపాయలు, పడకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ జల్లెల శ్రీశైలం యాదవ్ 3000 రూపాయలు, మొత్తం 10000 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీటీసీ జోగు రమేష్, మాజీ వార్డు సభ్యులు బురిగళ్ళ రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఎం డి బషీర్, గ్రామ ఉపాధ్యక్షుడు తుళ్ళ తిరుపతి గౌడ్, సీనియర్ నాయకులు బురిగళ్ళ నరసింహ, శివగల రామలింగం, సాకలి సత్తయ్య, కుమార్, నరసింహ, సాలయ్య, చెవిటి, మల్లేష్, చెవిటి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో బూరిగాళ్ల యాదయ్య అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. విషయం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ నాయకులు చౌటి విజయ్ కుమార్, బండగల చందు, చౌటి కుమార్, బూరిగాళ్ల రాములు, నాయకంటి రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పిలుపు .**

**ఈనెల 25 తో ముగియనున్న సర్వే**



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సిందిగా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మని నీ మర్యాద పూర్వకంగా కలిసిన తల్లోజు ఆచారి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాల పైన చర్చించిన అనంతరం నా కుమారుని నిశ్చితార్థ వేడుకకు రావాలని గవర్నర్ కోరిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

## పాత మైనర్ ఇరిగేషన్ కార్యాలయం కూల్చివేత


**పనులను పరిశీలిస్తున్న పుర కమిషనర్ మెహెముద్ షేక్**




**అగ్నిధార న్యూస్ (కల్వకుర్తి)** పట్టణ పరిధిలో శివాజీ చౌరస్తా నందు ఉన్న పాత మైనర్ ఇరిగేషన్ కార్యాలయ భవనము కూల్చివేత పనులను దగ్గర ఉండి పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ మహ్మద్ షేక్ అక్కడ నూతనముగా మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయుటకు ప్రత్తిపాదనలు ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున పాత మైనర్ ఇరిగేషన్ కార్యాలయ భవనమును కూల్చివేయడం జరుగుతున్నది అని ఆయన అన్నారు.

## షాకేర్ రిసెప్షన్ లో పాల్గొని శుభాకాంక్షలు

**కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు షాకేర్ రిసెప్షన్ లో పాల్గొన్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల తో కలిసి ఎమ్మెల్యే కసి రెడ్డి దీపావళి సంబరాలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్రంలో దీపావళి సంబరాలు ఘనంగా కొనసాగుతున్నాయి. పల్లె, పట్టణాలు, నగరాలు అని తేడా లేకుండా వీధులన్నీ ప్రజలతో నిండిపోయాయి. సోమవారం సాయంత్రం నుంచే వయసుతో సంబంధం లేకుండా ప్రజలంతా రోడ్లపైకి వచ్చి టపాసులు పేలుస్తూ ఘనంగా సంబరాలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి కుటుంబ సమేతంగా దీపావళి సంబరాలు చేసుకున్నారు. సతీమణి మాధవి కుమారుల తో కలిసి పూజలు చేసిన ఎమ్మెల్యే అనంతరం టపాసులు పేలుస్తూ దీపావళి సంబరాలు చేసుకున్నారు. కాకర పువ్వొత్తులు, చిచ్చుబుడ్లు కాలుస్తూ కుటుంబంతో ఆనందంగా గడిపారు. కల్వకుర్తి నియోజక వర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## డీజీపీ సోదరుని మర్యాద పూర్వకంగా కలిసిన గుజ్జుల మహేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సోదరుడు రంగనాథ్ రెడ్డి ఆయన నివాసంలో దీపావళి పండుగ సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్

# అమరుల త్యాగాలు మరువకూడదు





రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా...

**అగ్నిధార న్యూస్,(రామగుండం):** శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ ముందుకు వెళ్లే యోధులు. విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు. మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గోన్న రామగుండం పోలీస్ కమిషనర్ తో పాటు మంచిర్యాల జిల్లాల కలెక్టర్ కుమార్ దీపక్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్, ఏన్టీపీసీ , ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ మల్లేశం సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నితీ, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో అమరవీరుల కుటుంబ సభ్యులకు అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబందించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఎవో శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు ఆర్ఐలు ఆర్ఎస్ఐలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులర్పించిన మంథని పోలీసులు



**అగ్నిధార న్యూస్ మంథని :** అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంథని ఫ్రెండ్స్ క్లబ్ పక్కన గల పోలీసు అమరవీరుల స్థూపం వద్ద మంథని పోలీసులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సమాజంలో శాంతిభద్రత పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ బి. రాజు, ఎస్సైలు డేగ రమేష్, సాగర్, ఏఎస్ఐలు మల్లేశం, సుదర్శన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.**

**ఈనెల 25 తో ముగియనున్న సర్వే.**

**అగ్నిధార పెద్దపల్లి అక్టోబర్ 21 :** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు కాసు శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తల కొండపల్లి మండలంలోని వేల్జల్ గ్రామపంచాయతీ కి చెందిన సపాయి కార్మికుడు లకుమల్ల చెన్న కిష్టయ్య అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ స్థానిక నాయకుల ద్వారా 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మరియు శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి సానుభూతి తెలుపుతూ స్థానిక నాయకుల ద్వారా 4000 ఆర్థిక సహాయం చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి 1000 రూపాయలు, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాసమూర్తి 1000 రూపాయలు, ఆంబాజి 1000 రూపాయలు, మాజీ ఉప సర్పంచ్ అజీజ్ 2000 రూపాయలు, మొత్తం 12,000 రూపాయలు మృతుడి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీటీసీ అంబాజీ. మాజీ ఉప సర్పంచ్ అజీజ్ నాయకులు కృష్ణయ్య గౌడ్, లింగం యాదవ్ రాజు, మల్లేష్ లక్ష్మణ్, రామకృష్ణ, విష్ణు, రమేష్, ఎల్ రాములు, జంగయ్య, రాములు, ఆంజనేయులు,రమేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## గోవాతో ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ మ్యాచ్‌కు గైర్హాజరు



భారత ఫుట్‌బాల్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్షణానికి తెరపడింది. ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో భారత్ కు రాలేదు. ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్‌లో భాగంగా ఎఫ్‌సీ గోవాతో జరగాల్సిన మ్యాచ్ కోసం ఆయన భారత్‌కు రావడం లేదని స్పష్టమైంది. ఈ వార్తతో రొనాల్డో ఆటను ప్రత్యక్షంగా వీక్షించాలని ఆశపడిన వేలాది మంది అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ 2లో భాగంగా గోవా ఎఫ్‌సీతో జరగాల్సిన మ్యాచ్‌కు రొనాల్డో దూరంగా ఉంటున్నాడు. వరుస మ్యాచ్‌ల కారణంగా తీవ్రమైన పనిభారం పెరగడంతో విశ్రాంతి తీసుకోవాలని ఆయన నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని తన క్లబ్ అల్ నస్రీ యాజమాన్యానికి స్పష్టం చేసినట్లు సమాచారం. యాజమాన్యం నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా, రొనాల్డో తన నిర్ణయానికే కట్టుబడినట్లు సమాచారం. రొనాల్డో రాకపోయినా, అల్ నస్రీ జట్టు మాత్రం షెడ్యూల్ ప్రకారమే భారత్‌కు విచ్చేసింది. 28 మంది సభ్యులతో కూడిన ఈ బృందం గోవాకు చేరుకుంది. బుధవారం స్థానిక నెహ్రూ స్టేడియంలో గోవా ఎఫ్‌సీతో అల్ నస్రీ తలపడుతుంది. ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ 2025–26 సీజన్ డ్రాలో అల్ నస్రీ, ఎఫ్‌సీ గోవా జట్లు రెండూ గ్రూప్ 'డి'లో చోటు దక్కించుకోవడంతో రొనాల్డో భారత్‌కు రావడం ఖాయమని అందరూ భావించారు. సౌదీ ప్రో లీగ్‌లో మూడో స్థానంలో నిలిచిన అల్ నస్రీ ఈ టోర్నీకి అర్హత సాధించగా, ఇండియన్ సూపర్ లీగ్‌లో సత్తా చాటిన ఎఫ్‌సీ గోవా ఈ ప్రతిష్ఠాత్మక లీగ్‌లో ఆడే అవకాశాన్ని సొంతం చేసుకుంది. ఈ లీగ్‌లో రొనాల్డో లేకుండానే అల్ నస్రీ గత రెండు మ్యాచ్‌లలో విజయం సాధించడం గమనార్హం. అయినప్పటికీ, తమ అభిమాన ఆటగాడిని ప్రత్యక్షంగా చూసే అవకాశం చేజారిపోవడంతో భారత ఫుట్‌బాల్ ప్రియులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు

# ఆశ్రమ పిల్లలకు పటాకులు, స్వీట్స్ అందించిన నాయకులు

**ఆశ్రమ పిల్లలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న డ్యాన్సర్ వర్షిణి వరుమణి**

**ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్.**




**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** దీపావళి పండుగ సందర్భంగా రామగుండం తబితా ఆశ్రమం లో ఉన్న నిస్సహాయ పిల్లలకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో పటాకులు, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగిందని ఆ సంస్థ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఆశ్రమం లోని పిల్లలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ వారితో కలిసి దీపావళి పటాకులు కాలుస్తూ వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆశ్రమం లో ఉన్న పిల్లలకు వివిధ పండుగల పర్వదినాల్లో వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి వారికి తల్లితండ్రుల లేని లోటును భర్తీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఆశ్రమం లో ఉన్న పిల్లలు బాగా చదువుకుని మంచి ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా గోదావరిఖని కి చెందిన డ్యాన్స్ మాస్టర్ సర్వేష్ తో పాటు డ్యాన్సర్ వర్షిణి కూడా పాల్గొని పిల్లల మధ్య దీపావళి వేడుకలు చేసుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్, ఆశ్రమం నిర్వాహకులు వీరేంద్ర నాయక్ లు పాల్గొన్నారు.

# శనగ విత్తనాల పంపిణీ ఏవో సారిక



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)'** రాయికోడ్ మండల కేంద్రం లోని రైతు వేదికలో రాయికోడు సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో రైతులకు పలు అంశాలపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కపాస్ కిసాన్ యాప్ వినియోగ విధానం,స్లాట్ బుక్ చేసుకొనుట గురించి రైతులకు పలు సలహాలు సూచనలు చేయడం జరిగింది. ఎన్ఎఫ్ఎస్ఎం పథకం ద్వారా శనగ విత్తనాల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం ను ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రారంభించారు. శనగ పంట యొక్క యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన శిక్షణ ఇచ్చారు కొత్త పట్టా పాస్ పుస్తకాలు రాని రైతులు,వక్ఫ్ బోర్డు భూములు ఉన్న రైతులు పంట నమోదు తప్పనిసరిగా ఈ నెల 23 వ తేదీ వరకు నమోదు చేసుకోవాలి,లేని యెడల వారి పంట కొనుగోలు కేంద్రంలో అమ్ముకొనుటకు వీలు కాదు అని తెలియజేశారు రైతులు ఎవరైనా 2018 సంవత్సరం తర్వాత మొబైల్ నంబరు మార్చి కొత్త నంబరు తీసుకున్న వారు కానీ,లేదా ఏదైనా కారణాల రీత్యా మొబైల్ నంబరు మార్చుకున్న వారు మీ యొక్క వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి మీ మొబైల్ నెంబర్ను అప్డేట్ చేసుకోగలరు అని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో రాయికోడ్ ఏ డి ఏ సత్యనారాయణ ఏవో సారిక రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, రైకోడ్ వీరభద్రేశ్వర టెంపుల్ చైర్మన్ సతీష్ కులకర్ణి, పిఎసిఎస్ చైర్మన్ నాగశెట్టి పాటిల్, ఏఎంసి వైస్ చైర్మన్ వినయ్ కుమార్, రాయికోడ్ మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్,వ్యవసాయ శాఖ సిబ్బంది ఏ ఈ ఓ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల దోపిడీని అరికట్టండి

**పాట కొట్టు పేరు తో ప్రజలను దోసుకు తింటున్న వ్యాపారులు**

**వ్యాపారుల సిండికేట్ దోపిడిపైచర్యలు తీసుకోవాలి**

**సామాన్య ప్రజానీకానికి అందు బాటులో ఉండే విధంగా ధరలను చర్యలు చేపట్టాలి**

**తాహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి**

**భద్రాద్రి కొత్తగూడెం :** మణుగూరు మున్సి పాలిటీ పరిధి లోని కూరగాయ దుకాణాల వ్యాపారులు అధిక ధరల తో ప్రజలను జలగల దోసుకుంటున్నారని, సామాజిక కార్య కర్త, న్యాయవాది కర్నె రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కూరగాయ దుకాణాలలో వ్యాపారుల దోపిడీని అరికట్టాలని తాహసిల్దార్ అద్దంకి. నరేష్, మున్సిపల్ కమిష నర్ ప్రసాదు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. మండలంలో కొందరు దుకాణదారులు, కూరగాయల వ్యాపారస్తులు పాట కొట్టు పేరుతో అధికరేట్లకు కూరగాయలను వికరిస్తున్నారని, ప్రజలను అడ్డంగా దోచుకొని ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో దుకాణ దారులు ఇష్ట రాజ్యాంగ అధిక రేట్లతో సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. పండుగ సందర్భాలలో కూరగాయల మార్కెట్ లో అధిక ధరలతో ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచుతూ, ప్రజలను ఆర్థిక దోపిడీ చేస్తున్నారని, సంబంధిత అధికారులు ఈ దోపిడిని అరికట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు. తక్షణమే అధికారులు వ్యాపారస్తుల ఆర్థిక దోపిడీని నిలవరించాలని, ధరల నియంత్రణ చట్టం అమలు పరచాలని, వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా ధరలను ఉంచాలని, డిమాండ్ చేశారు. ప్రతి దుకాణంలో ధరల పట్టికను ఏర్పాటు చేసే వి ధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## అవార్డుకు ఎంపికైన.. డాక్టర్ దేవి లక్ష్మి నరసయ్య....

**కమాన్ పూర్ :** ఉమ్మడి కమాన్ పూర్ మండలం రానా పూర్ కు చెందిన దేవీ లక్ష్మి నరసయ్య భారతీయ స్ఫూర్తి అవార్డుకు ఎంపికయ్యారు. దాదాపు 60కి పైగా స్వచ్ఛంద సేవఅవార్డులు అందుకున్న డాక్టర్ దేవి లక్ష్మి నరసయ్య అవార్డుల అమ్ములపొదిలో మరొక ఉత్తమమైన.

# రిటైర్డ్ సింగరేణి జిఎం మృతి పట్ల సంతాపం

**అగ్నిధార గోదావరిఖని టౌన్ అక్టోబర్:21** సింగరేణి రిటైర్డ్ జిఎం శ్రీ ఎల్ లక్ష్మీనారాయణ మృతి చెందడం జరిగింది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులు ఈ రోజున సంతాపం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ ఎల్ లక్ష్మీనారాయణ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు చేసిన సేవలను ఎస్టిపిపి అధికారులు కొనియాడారు. సింగరేణి తన వ్యాపారి విస్తరణలో భాగంగా పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో లక్ష్మీనారాయణ విశేషమైన సేవలు అందించారని గుర్తుచేశారు. రిటైర్మెంట్ అనంతరం కూడా వారు పవర్ ప్లాంట్ నిర్మాణ బాధ్యతల సలహాదారుగా దాదాపు 10 సంవత్సరాలు సేవలందించారని తెలియజేశారు. పవర్ ప్లాంట్ నిర్మాణం నుంచి విద్యుత్ ఉత్పత్తి వరకు ఇటు సింగరేణి అధికారులతో, అటు మరియు అధికారులతో సమన్వయం చేస్తూ అన్ని రకాల అనుమతులను తీసుకురావడంలో వారు కీలకపాత్ర పోషించారన్నారు. ప్రస్తుతం మనందరం ఇలా ఇక్కడ ఉన్నామంటే వారు చేసిన సేవలు అని కొనియాడారు. అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అధికారులందరూ మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఈడి ఎస్ టి పి పి సిహెచ్ చిరంజీవి జిఎం ఎస్టిపిపి ఎం నరసింహారావు ఏజీఎం(పిసిఎస్) చీఫ్(ఓ ఎం) మదన్మోహన్ ఏజిఎం (ఫైనాన్స్) మురళీధర్ డిజీఎం (1 800 ఎం వీవీ వేణుగోపాల్ డిజీఎం (సి ఐ) కే శివప్రసాద్ డిజీఎం(ఆపరేషన్స్) సంతోష్ కుమార్ డీజీఎం (ఈ ఎం) డి. పంతులా డీజీఎం(వాటర్ సిస్టమ్స్) జనగామ శ్రీనివాస్ డీజీఎం(పర్సనల్) డి కిరణ్ బాబు ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.




# డిప్యూటీ సీఎం కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రామగుండం ఎమ్మెల్యే



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** రామగుండంలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ త్వరలో ప్రారంభించాలని ఉప ముఖ్యమంత్రి వరులు బట్టి విక్రమార్క నీ కోరిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ మరియు పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించడానికి లిఫ్ట్ మంజూరు చేయాలని, దీపావళి పర్వదినం సందర్భంగా రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కనుమర్యాదపూర్వకంగా కలిసి. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి దీపావళి పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా స్థానిక పరిశ్రమల స్థాపన గురించి కొద్దిసేపు డిప్యూటీ సీఎం తో ఎమ్మెల్యే ప్రస్తావించారు. ప్రధానంగా రామగుండంలో1800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ విద్యుత్ ప్లాంట్ త్వరలో పనులు ప్రారంభించాలని కోరారుఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. అయితే దీనిపై గత నెలలో బోర్డు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడున్న వనరుల ఆధారంగా తప్పనిసరిగా పాత జెన్ కో పవర్ ప్లాంట్ స్థలంలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తద్వారా పరిశ్రమల అభివృద్ధితో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్లాంటు ఏర్పాటు పై మొదటి నుండి ప్రభుత్వంపై ఎమ్మెల్యే ఒత్తిడి తీసుకు వస్తూనే ఉన్నారు. తప్పనిసరిగా ప్లాంటు ఏర్పాటు అయ్యే దిశగా బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనితో భవిష్యత్తులో సూపర్ క్రిటికల్ విద్యుత్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. మరియు రామగుండంనియోజకవర్గంలోని పాలకుర్తి మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయడం వల్ల తాగు, సాగు నీటికి ఎలాంటి కొరత ఉండదని పేర్కొన్నారు. ఈ విషయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. తద్వారా గ్రామాలకు తాగు నీరు, పంటలు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు పై చర్చించారు.

# రికార్డు స్థాయుల నుంచి కిందకు జారిన బంగారం, వెండి ధరలు



రికార్డు స్థాయికి చేరిన బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా నేలచూపులు చూస్తున్నాయి. ధనత్రయోదశి సందర్భంగా భారీగా నగల అమ్మకాలు జరిగిన మరుసటి రోజే, మంగళ వారం ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో వెండి, పసిడి ధరలు గణనీయంగా పతనమయ్యాయి. సోమవారం చారిత్రక గరిష్ఠాలను తాకిన బంగారం, వెండి.. ఈరోజు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి.దేశీయ మార్కెట్లో వెండి ధరలో భారీ పతనం కనిపించింది. ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ ప్రకారం, నిన్న కిలో వెండి ధర ఏకంగా 7 శాతం పడిపోయింది. దీంతో కిలో వెండి ధర రూ. 1,71,275 నుంచి రూ. 1,60,100కి తగ్గింది. ఈ ప్రభావం సిల్వర్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ కూడా తీవ్రంగా పడింది. గత ఏడాదిలో 65-70 శాతం రాబడిని చ్చిన ఈ ఫండ్స్, ఒక్కరోజే 7 శాతం వరకు నష్టపోయాయి. అంతర్జాతీయంగా వెండి సరఫరా మెరుగుపడటం, సురక్షిత పెట్టుబడిగా డిమాండ్ తగ్గడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి.మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర కూడా తగ్గింది. సోమవారం ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయి 4,381.21 డాలర్లను తాకిన స్పాట్ గోల్డ్, మంగళవారం 0.3 శాతం తగ్గి ఔన్సుకు 4,340.29 డాలర్ల వద్ద ట్రేడ్ అయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరింత తగ్గించవచ్చన్న అంచనాలతో ఇన్వెస్టర్లు లాభాలను స్వీకరించారు. కాగా, మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ ఈరోజు మధ్యాహ్నం 1:45 నుంచి 2:45 గంటల వరకు ప్రత్యేక ముహూరత్ ట్రేడింగ్ జరగనుంది.అయితే, ధరలు తగ్గినప్పటికీ పండుగ డిమాండ్ మాత్రం బలంగానే ఉంది. ఆల్ ఇండియా జెమ్ అండ్ జువెలరీ ప్రమోషన్ కౌన్సిల్ వెల్లడించిన వివరాల ప్రకారం, ధనత్రయోదశి రెండు రోజుల్లో దేశవ్యాప్తంగా దాదాపు 50 నుంచి 60 టన్నుల నగల అమ్మకాలు జరిగాయి. వీటి విలువ సుమారు రూ. 85 కోట్లుగా నమోదైంది. గతేడాదితో పోలిస్తే అమ్మకాల పరిమాణం ఒకేలా ఉన్నా, ధరలు పెరగడంతో మొత్తం విలువలో 35-40 శాతం వృద్ధి కనిపించిందని ఆ సంస్థ తెలిపింది. ముఖ్యంగా వెండి అమ్మకాలు ఈ సీజన్‌లో రెట్టింపు అయ్యాయని పేర్కొంది. దీపావళి, భాయ్ దూజ్‌తో కలిపి ఐదు రోజుల పండుగ సీజన్‌లో మొత్తం అమ్మకాలు 100 నుంచి 120 టన్నులకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు.

# చౌకగా లభించే సిఎన్‌జి కార్లు ఇవే!




మార్కెట్లో తక్కువ ధరకి లభించే కార్లలో చాలా వాటిలో సీఎన్‌జీ వేరియంట్లు అందుబాటులో ఉన్నాయి. పెట్రోల్ ధరలు భరించలేం అనుకునేవాళ్ల కోసం మార్కెట్లో ఎలక్ట్రిక్ కార్లు, సీఎన్‌జీ కార్ల వంటి ఆప్షన్స్ ఉన్నాయి. అయితే ఇందులో ఎలక్ట్రిక్ కార్ల ధరలు కాస్త ఎక్కువగా ఉంటాయి. ఇక మిగిలింది సీఎన్‌జీ ఒక్కటే. పెట్రోల్‌తో పోలిస్తే సీఎన్‌జీ ధరలు తక్కువ. పైగా సీఎన్‌జీ ఇచ్చే మైలైజ్ చాలా ఎక్కువ. అందుకే చాలామంది సీఎన్‌జీ ఆప్షన్ ఉన్న కార్లను ఎంచుకుంటు న్నారు. ప్రస్తుతం మార్కెట్లో తక్కువ ధరకు లభిస్తున్న బెస్ట్ సీఎన్‌జీ కార్స్‌పై లుక్కేస్తే.. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న బెస్ట్ బడ్జెట్ ఫ్యామిలీ సీఎన్‌జీ కారుగా మారుతి వ్యాగన్ ఆర్‌ని చెప్పుకోవచ్చు. ఈ కారు సీఎన్ జీ మోడల్ ధర రూ. 5.89 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. 998 సీసీ ఇంజిన్ తో వస్తుంది. 56 పిఎస్ పవర్, 92.1 ఎన్ఎమ్ టార్క్ జనరేట్ చేస్తుంది. ఇది కిలోకు 34.05 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది. ఆరు ఎయిర్‌బ్యాగులు, ఎబిఎస్, ఇఎస్‌పి మొదలైన సేఫ్టీ ఫీచర్స్ ఉన్నాయి. విశాలమైన క్యాబిన్ తో ఫ్యామిలీకి అనుకూలంగా ఉంటుంది. బెస్ట్ బడ్జెట్ కారుగా పేరు పొందిన ఆల్టో కె10 లో కూడా సిఎన్‌జి ఆప్షన్ ఉంది. దీని ధర రూ. 4.82 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో కూడా వ్యాగన్ ఆర్ లో ఉన్న 998సీసీ ఇంజిన్ ఉంటుంది. ఇది 56 పీఎస్ పవర్, 82.1 ఎన్ఎం టార్క్‌ను జనరేట్ చేస్తుంది. ఇది కిలోకు 33.85 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది. ఇందులో కూడా ఆరు ఎయిర్‌బ్యాగులు, బ్యాక్ సెన్సార్ల వంటి ఫీచర్లు ఉన్నాయి. మినీ ఎస్‌యూవీగా పిలిచే మారుతి ఎస్-ప్రెస్సో సిఎన్‌జి మోడల్ ధర రూ. 4.62 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఇది 1.0 -లీటర్ మారుతి కె సిరీస్ ఇంజిన్‌ను కలిగి ఉంది. ఇది 56పీఎస్ పవర్, 82.1 ఎన్ఎం టార్క్‌ను జనరేట్ చేస్తుంది. ఇది కిలోకు 32.73 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. డ్యుయల్ ఎయిర్‌బ్యాగులు, ఏబీఎస్, పార్కింగ్ సెన్సార్ల వంటి ఫీచర్లతో వస్తుంది. బడ్జెట్ లో ప్రీమియం లుక్ కావాలనుకునేవారికి మారుతి సెలెరియో సూట్ అవుతుంది. దీని సిఎన్‌జి వేరియంట్ ధర రూ. 5.98 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో 998 సీసీ ఇంజిన్ ఉంటుంది. ఇది 56 పీఎస్ పవర్, 82.1 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది కిలోకు 34.43 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. ఆరు ఎయిర్‌బ్యాగులు, ఏబీఎస్ వంటి సేఫ్టీ ఫీఛర్లు ఉన్నాయి. ఇక టాటా నుంచి బడ్జెట్ లో మరో సిఎన్‌జి ఆప్షన్ ఉంది. అదే టియాగో సీఎన్‌జీ. దీని ధర రూ. 5.49 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. 1.2-లీటర్ ఇంజిన్.. 72 పీఎస్ పవర్, 95 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. కిలోకి 28.06 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది. 4 స్టార్ గ్లోబల్ సేఫ్టీ రేటింగ్ కలిగిన కారు.

## ట్రంప్‌నకు ఎదురుదెబ్బ!
## భారత ఎజెండాకు యూరోపియన్ కౌన్సిల్ ఆమోదం



భద్రత, రక్షణ భాగస్వామ్యాన్ని స్థాపించే దిశగా పనిచే యాలనే ఉద్దేశ్యాన్ని కౌన్సిల్ గుర్తించింది. ఇది సముచిత మైతే, రక్షణ పారిశ్రామిక సహకారానికి కూడా దారితీ స్తుందని యూరోపియన్ కౌన్సిల్ ప్రకటన పేర్కొంది. ఉక్రెయిన్‌పై రష్యా దూకుడుగా చేస్తున్న యుద్ధం అన్ని అంశాలపై ఇయు భారతదేశంతో సంభాషణను కొనసాగిస్తుందని పేర్కొంది. యూరోపియన్ కమిషన్ గతంలో ప్రకటించిన కొత్త వ్యూహాత్మక ఇయు భారత్ ఎజెండా తీర్మానాలను సోమవారం (అక్టోబర్ 20, 2025) యూరోపియన్ కౌన్సిల్ ఆమోదించింది. ఇయు- భారతదేశం మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి బలమైన ప్రోత్సాహాన్ని కూడా ఇది స్వాగతించింది. సుంకాల ద్వారా వ్యాపారం చేయాలని భారతదేశంపై నిరంతరం ఒత్తిడి తెస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇది ఎదురుదెబ్బ. బెల్జియంకు చెందిన కౌన్సిల్, 27 సభ్య దేశాల ఆర్థిక కూటమి మొత్తం రాజకీయ దిశ, ప్రాధాన్యతలకు బాధ్యత వహిస్తుంది. ఈ సంవత్సరం చివరి నాటికి భారతదేశం- ఇయు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్నిముగించడానికి రెండు వైపులా చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఈ వారం ఎజెండా ముగింపులు ఇయు- భారతదేశం సంబంధాలను మరింతగా పెంచే దాని లక్ష్యాన్ని సమర్థించాయి. ఇందులో ఉమ్మడి కమ్యూనికేషన్, శ్రేయస్సు, స్థిరత్వం, సాంకేతికత, ఆవిష్కరణలు, భద్రత, రక్షణ, కనెక్టివిటీ, ప్రపంచ సమస్యలు ఉన్నాయి. యూరోపియన్ కమిషన్-భారత ప్రభుత్వం ఈ సంవత్సరం చివరి నాటికి తుది నిర్ణయం తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న సమతుల్య, ప్రతిష్టాత్మకమైన, పరస్పర ప్రయోజనకరమైన, ఆర్థికంగా అర్థవంతమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే ప్రయత్నాలను కౌన్సిల్ ప్రత్యేకంగా స్వాగతిస్తుంది అని యూరోపియన్ కౌన్సిల్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఒప్పందంలో మార్కెట్ యాక్సెస్‌ను విస్తరించడం, వాణిజ్య అడ్డంకులను తొలగించడం, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం వంటి నిబంధనలు ఉండాలి అని ప్రకటన పేర్కొంది. పరస్పర విశ్వాసం, గౌరవం సూత్రాల ఆధారంగా భద్రత, రక్షణ విషయాలలో ఇయు - భారతదేశం మధ్య సన్నిహిత సహకారం చాలా ముఖ్యమైనదరి యూరోపియన్ కౌన్సిల్ వెల్లడించింది.

## ఏఐ వల్ల ఉద్యోగాల కోత ఉండదు



కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం వల్ల తమ బ్యాంకులో ఉద్యోగుల కోత ఉండదని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీఈఓ, ఎండీ శశిధర్ జగదీశన్ ప్రకటించారు. అయితే బ్యాకెండ్‌లో ఉన్నవారు సాంకేతికత పైపు రావడానికి ఇది మంచి అవకాశాన్ని అందిస్తుందని వివరించారు. జెనరేటివ్ ఏఐతో పాటు మరికొన్ని సాంకేతిక విభాగాల్లో బ్యాంక్ నుంచి పరిశోధనలు జరుగుతున్నాయని, దీని వల్ల ప్రయోజనాలు వచ్చే 18-24 నెలల్లో కనిపిస్తాయని శశిధర్ వెల్లడించారు. గత 6 నెలల్లో కొత్తగా నియమించుకున్న 5,000 మందితో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు చివరికి బ్యాంకులో మొత్తం 2.20 లక్షల మంది సిబ్బంది ఉన్నారు. కొత్త సాంకేతికతల వల్ల ఉద్యోగులు పనిచేసే విధానాలు, స్థానాలు మారతాయి కానీ, వారిని తొలగించేది ఉండదని స్పష్టం చేశారు. ఉద్యోగుల వలసలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

## సెమీస్ రేసులో భారత్ ఉత్కంఠ!



ఐసీసీ మహిళల ప్రపంచకప్‌లో సెమీఫైనల్ బెర్త్ కోసం భారత జట్టు చివరి ఘట్టంలో ఉత్కంఠభరితమైన పోరును ఎదుర్కొంటోంది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా జట్లు ఇప్పటికే సెమీస్‌లో తమ స్థానాలను ఖరారు చేసుకోగా, మిగిలిన ఒకే ఒక్క బెర్త్ కోసం భారత్ మరియు న్యూజిలాండ్ జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ప్రస్తుతం ఈ రెండు జట్లు చెరో నాలుగు పాయింట్లతో సమానంగా ఉన్నప్పటికీ, మెరుగైన నెట్ రన్ రేట్ కారణంగా భారత్ పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. ఈ క్లిష్ట సమయంలో, హర్మన్‌ప్రీత్ కౌర్ సేన రాబోయే రెండు లీగ్ మ్యాచ్‌లలో కచ్చితమైన ప్రదర్శన ఇవ్వాల్సిన అనివార్యత ఏర్పడింది. టీమిండియాకు సెమీస్ చేరుకోవడానికి అత్యంత సులువైన మార్గం ఏమిటంటే, మిగిలిన రెండు మ్యాచ్‌లలో (న్యూజిలాండ్ మరియు బంగ్లాదేశ్) తప్పనిసరిగా గెలవాలి. ఈ రెండు విజయాలు నేరుగా సెమీఫైనల్‌కు దారి తీస్తాయి. అయితే, ఒకవేళ కీలకమైన న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో భారత్ ఓడిపోతే, సెమీస్ ఆశలు మరింత సంక్లిష్టం అవుతాయి. అప్పుడు భారత్ తన చివరి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై గెలవడంతో పాటు, న్యూజిలాండ్ తన తరువాతి మ్యాచ్‌లో ఇంగ్లండ్ చేతిలో ఓడిపోవాలి. ఈ పరిస్థితిలో, పాయింట్లలో సమానమైనా మెరుగైన నెట్ రన్ రేట్ ఆధారంగా భారత్ సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. అయితే, ఇక్కడ పరిస్థితి మరింత క్లిష్టంగా మారవచ్చు. ఒకవేళ భారత్ న్యూజిలాండ్‌పై ఓడిపోయి, ఆ తర్వాత న్యూజిలాండ్ కూడా ఇంగ్లండ్‌పై గెలవగలిగితే, అప్పుడు భారత్ ప్రపంచకప్ ప్రయాణం ముగిసినట్లే. అందుకే, రాబోయే మ్యాచులు హర్మన్ సేనకు కేవలం గెలుపు కోసమే కాకుండా, పెద్ద తేడాతో విజయాలు సాధించి నెట్ రన్ రేట్‌ను కాపాడుకోవడానికి కూడా చాలా కీలకం. ముఖ్యంగా, న్యూజిలాండ్‌తో జరిగే 'డూ ఆర్ డై' మ్యాచ్‌పై యావత్ భారత క్రీడాభిమానుల దృష్టి నెలకొంది. భారత జట్టు తమ సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే తమ సొంత ప్రదర్శనపైనే దృష్టి పెట్టాలి.

http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

### ప్రజల ధన, మాన ప్రాణ రక్షణలో అహర్నిశలు కృషి చేస్తూ విధి నిర్వహణలో

# ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలుచిరస్మరణీయం

**వనపర్తి :** దేశ సరిహద్దులో సైనికుడు - రాష్ట్ర భద్రతలో పోలీసు ఇద్దరిదీ ఒకే త్యాగ పథం ప్రపంచమంత నిద్రపోయినా మేల్కొని వుండే ఒకే ఒక్క వ్యక్తి ? పోలీస్ అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి. పోలీసు అమరుల త్యాగాన్నిస్మరిస్తూ నివాళులు, కుటుంబ సభ్యులకు పరామర్శ పోలీస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని పోలీసు పరేడ్ మైదానంలో స్మృతి పరేడ్ నిర్వహించి, అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన ఎస్పీ×దేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో, రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజా అవసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ, పోలీసు వ్యవస్థని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, , అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఎస్పీ పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ వందనం స్వీకరించి అమరుల పోలీసు కుటుంబ సభ్యులు మరియు అధికారులు సిబ్బందితో కలిసి అమరవీరుల అమరవీరుల స్థూపానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఎస్పీ అమరుల కుటుంబ సభ్యులను పేరుపేరునా పరామర్శించి శాలువాతో సన్మానించి చిరుకానుకలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్మృతి పరేడ్ కు పరేడ్ కమాండర్ గా రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని , అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని తెలిపారు. 1959 అక్టోబర్ 21వ తేదీన అఖీఖఈ ఎస్సై, కరమ్ సింగ్ నాయకత్వం లోని భారత జవాన్లు ఈశాన్య లడక్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో చైనా సైనిక దళాలు జరిపిన ఆకస్మిక దాడిలో 10 మంది



భారత జవాన్లు వీరమరణం పొందారని, వీరి ప్రాణ త్యాగాలకు ప్రతీకగా ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీని పోలీస్ ఫ్లాగ్ డే గా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్ల లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆన్లైన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, సాంకేతిక వినియోగం, ప్రజారక్షణ లో పోలీసుల సేవలు , ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ మొదలైన విషయాలను స్కూల్ పిల్లలకు తెలియజేయడం జరుగుతుంది. విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ, రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలి వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అసాంఘిక శక్తులతో పోరాడుతూ కార్యనిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందికి పేరు పేరునా నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ తామరగి మనకు, మన సమాజానికి శాంతిని స్థిరత్వాన్ని అభివృద్ధిని అందించిన మన సోదరులకు మరో గుర్తు చేసుకుంటూ వారికీ జోహారులు . అనంతరం అమర పోలీసు కుటుంబ సభ్యులతో జిల్లా పోలీసు కార్యాలయంలో వారి సమస్యలు, సంక్షేమం గురించి ఎస్పీ ప్రత్యేకంగా చర్చించి వారికి అండగా ఉంటామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు , డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాల యం ఏ ఓ, సునందన, వనపర్తి సీఐ, కృష్ణయ్య,, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సీఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, మరియు పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లాలోని ఎస్సైలు,పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల దోపిడీని అరికట్టండి

**పాట కొట్టు పేరు తో ప్రజలను దోసుకు తింటున్న వ్యాపారులు**

**వ్యాపారుల సిండికేట్ దోపిడిపైచర్యలు తీసుకోవాలి**

**సామాన్య ప్రజానీకానికి అందు బాటులో ఉండే విధంగా ధరలను చర్యలు చేపట్టాలి**

**తాహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి**

**భద్రాద్రి కొత్తగూడెం :** మణుగూరు మున్సి పాలీటీ పరిధిలోని కూరగాయ దుకాణాల వ్యాపారులు అధిక ధరల తో ప్రజలను జలగల దోసుకుంటున్నారని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కూరగాయ దుకాణాలలో వ్యాపారుల దోపిడీని అరికట్టాలని తాహసిల్దార్ అద్దంకి. నరేష్, మున్సిపల్ కమిష నర్ ప్రసాదు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. మండలంలో కొందరు దుకాణదారులు, కూరగాయల వ్యాపారస్తులు పాట కొట్టు పేరుతో అధికరేట్లకు కూరగాయలను వికరిస్తున్నారని, ప్రజలను అడ్డంగా దోచుకొని ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో దుకాణ దారులు ఇష్ట రాజ్యాంగ అధిక రేట్లతో సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. పండుగ సందర్భాలలో కూరగాయల మార్కెట్ లో అధిక ధరలతో ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచుతూ, ప్రజలను ఆర్థిక దోపిడీ చేస్తున్నారని, సంబంధిత అధికారులు ఈ దోపిడిని అరికట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు. తక్షణ మే అధికారులు వ్యాపారస్తుల ఆర్థిక దోపిడీని నిలవరించాలని, ధరల నియంత్రణ చట్టం అమలు పరచాలని, వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా ధరలను ఉంచాలని, డిమాండ్ చేశారు. ప్రతి దుకాణంలో ధరల పట్టికను ఏర్పాటు చేసే వి ధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## అవార్డుకు ఎంపికైన.. డాక్టర్ దేవి లక్ష్మి నరసయ్య....

**కమాన్ పూర్ :** ఉమ్మడి కమాన్ పూర్ మండలం రానాపూర్ కు చెందిన దేవీ లక్ష్మి నరసయ్య భారతీయ స్ఫూర్తి అవార్డుకు ఎంపికయ్యారు. దాదాపు 60కి పైగా స్వచ్ఛంద సేవఅవార్డులు అందుకున్న డాక్టర్ దేవి లక్ష్మి నరసయ్య అవార్డుల అమ్ముల పొదిలో మరొక ఉత్తమమైన. భారతీయ స్ఫూర్తి సేవా రత్న అవార్డు×ప్రజాసేవ కోసం అంకితమై తెలంగాణ ఉద్యమంలో తను దేవుడిచ్చిన వరం లా భావించేపోలీసు ఉద్యోగాన్ని వదులుకొని. తెలంగాణ వచ్చేవరకు పోరాటం చేసి. నిరంతర ప్రజాసేవలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దేవి లక్ష్మి నరసయ్య తెలంగాణ స్వేచ్ఛ. తెలంగాణఫ్రీడమ్ ఫైటర్గా గుర్తించి మరియువివిధ రంగాలలో ప్రతిభ కనబరుస్తూ.. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి ప్రతి ఏటా హైదరాబాదులో ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ. స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ద్వారా ఎంపిక చేసి ఇవ్వడం జరుగుతుంది... అందులో భాగంగా నవంబర్ 5వ తేదీన డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య కు హైదరాబాదులోజరిగే ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును అందజేయనున్నారు.. గత 30 సంవత్సరాలుగా విద్యార్థులకు. మోటివేషన్ క్లాసులు. తన పోలీసు ఉద్యోగం నుంచి వచ్చే జీతం నుంచి ఫ్యాన్లు.. కుర్చీలు.. పుస్తకాలు.. బల్లలు... విద్యా వాలంటీర్లు నియమించడం..యువకులకు స్పోర్ట్స్ డ్రెస్సులు షూలు. ఉచిత శిక్షణ శిబిరాలు.

# పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి

**పోలీస్ కమిషనర్ యస్. యం. విజయ్ కుమార్**




**సిద్దిపేట :** పోలీస్ కమిషనర్ యస్. యం. విజయ్ కుమార్, అడిషనల్ డీసీపీలు అడ్మిన్ సిహెచ్ కుషాల్కర్, ఏఆర్ అడిషన ల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, జిల్లా పోలీసు అధికారులు, మరియు అమరుల పోలీస్ కుటుంబ సభ్యులతో మరియు అధికారులు సిబ్బంది కలిసి పోలీస్ అమర వీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చాలు వేసి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆర్ఎస్ఐ సాయిప్రసాద్ స్మృతి పెరేడ్ గౌరవ వందనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లాలో గతంలో విధి నిర్వహణలో అమరులైన యాదగిరి సిఐ, రామవరం హుస్నాబాద్ జాన్ విల్సన్, యస్ఐ రామవరం, హుస్నాబాద్, రాజగోపాలచారి, యస్ఐ దౌల్తాబాద్, చంద్రయ్య, హెచ్.సి. 156, దౌల్తాబాద్, రాంమూర్తి, పిసి 2173, కొండాపూర్ మద్దూర్, ప్రకాష్ సింగ్, పిసి, 956, సింగరాయికొండ, కోహెడ పోలీసులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తరఫున ఎప్పుడు అండగా నిలుస్తామని తెలుపుచున్నాను. 21 అక్టోబర్ 1959 లో యస్ఐ కరీంసింగ్ మరియు 20 మంది జవాన్లు కలసి లడక్ ప్రాంతంలో హాట్ స్రింగ్ విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ వారి పై దాడి చేసి 10 మందిని హతమార్చినారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్-21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినవోత్సవముగా ఫ్లాగ్ డే, జరుపుకోవడం ఆ పవిత్ర స్థలం నుండి ప్రారంభమైనది. పోలీసులు విపత్కర, క్లిష్ట పరిస్థితులలో వారి ఆరోగ్యాన్ని సహితం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగడానికి శాంతిభద్రతలు చాలా ముఖ్యం అందుకు పోలీసు పాత్ర సమాజానికి ముఖ్యమని తెలుపుచున్నాను, ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణ గురించి నిరంతరం కృషి చేస్తున్న పోలీసులను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకునే అవసరం ఎంతైనావుంది. భారతదేశ రక్షణ, ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో ఎనలేని కృషి చేస్తున్న పోలీసులకు నా ప్రత్యేక అభినందనలు. పోలీసులు త్యాగాలకు సైతం భయపడకుండా కార్యసాధనలో వెనుకడుగు వేయకుండా రెట్టించిన సమరోత్సాహంతో అసాంఘిక శక్తులతో పోరాడి విజయాన్ని పొందాలని ఆశిస్తున్నాను. ఈ సంవత్సరంలో మన దేశంలో విధినిర్వహణలో 191, మంది వీరమరణం పొందినారు. వీరమరణం పొందిన వారందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలుపుచున్నాను. వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమాన్ని మరియు వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను అందజేయడం మరియు కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు అందించే నిజమైన నివాళి. పోలీస్ అమరవీరుల దినోత్సవాల సందర్భంగా త్యాగాలను సమాజం గుర్తుంచుకొనే విధంగా ప్రముఖ దిన పత్రికలలో ప్రకటనలు, బ్యానర్లు మరియు కమిషనరేట్ నందు, పోలీసు స్టేషన్ లలో ఓపెన్ హౌజ్ కార్యక్రమము, వ్యాసరచన పోటీలు, రక్త దాన శిబిరాలు, కొవ్వొత్తి ర్యాలీలు, సైకిల్ ర్యాలీలు, తదితర కార్యక్రమాలు ఈ నెల 31 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుంది. షీటీమ్, భరోసా, సఖి, సెంటర్ల ద్వారా మహిళలకు, చిన్నారులకు ఎన్నో రకాల సేవలు పోలీస్ శాఖ ద్వారా అందించబడుతున్నాయి. మరియు పోలీస్ వ్యవస్థలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఫ్రెండ్లీ పోలీసింగ్, కమ్యూనిటీ, పోలీసింగ్ ద్వారా ప్రజలకు చేరువై ఎన్నో సామాజిక, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతూ ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తున్నందుకు సిబ్బందికి అభినందనలు. అమరులైన పోలీస్ త్యాగపలంగా పోలీసులు ఏ మారుమూల ప్రాంతానికైనా స్వచ్ఛందంగా వెళ్లి ప్రజా సమస్యలను తీర్చడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం లడక్ ప్రాంతంలో విధినిర్వహణలో ప్రాణాలర్పించిన వారికి నివాళులర్పించడం జరుగుతుంది. దేశ సరిహద్దుల్లో నలుమూలల మిట్రీ, పోలీస్ అనునిత్యం విధులు నిర్వహించడం జరుగుతుంది. భారతదేశ అభివృద్ధిలో శాంతిభద్రతలు ఎంత ఉన్నతంగా ఉంటే అభివృద్ధిఅంత త్వరగా జరుగుతుందన్నారు. రిపబ్లిక్ డే భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత పరిపాలన పోలీస్ శాఖ విధులు తదనుగుణంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలకు రక్షణగా నిలుస్తూ వారికి వెన్నుదన్నుగా నిలుస్తుంది పోలీస్ శాఖ, ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది పారదర్శకంగా నిబద్ధతతో నీతి నిజాయితీగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రజా కేంద్రంగా పోలీసు వ్యవస్థ విధులు నిర్వహించాలని తెలిపారు. భారతదేశ అభివృద్ధి వ్యాపార సంస్థలలో పోలీసుల పాత్ర అనునిత్యం అవసరము ఉంటుందని తెలిపారు. పోలీస్ కమిషనర్ పోలీస్ అమరవీరుల కుటుంబాలను కలుసుకొని వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు ఏవైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. ఈ సందర్భంగా అమరుడైన ప్రకాష్ సింగ్ భార్య కౌసల్య తన భర్తను గుర్తుచేసుకొని కన్నీరు పెట్టారు బాధపడవద్దని అండగా ఉంటామని పోలీస్ కమిషనర్ ఓదార్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమానికి విచ్చేసిన పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులకు, జిల్లా పోలీసు అధికారులకు సిబ్బందికి, రిటైర్డ్ పోలీస్ అధికారులకు సిబ్బందికి మీడియా మిత్రులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా 2025 సంవత్సరంలో విధినిర్వహణలో మరణించి అమరులైన 191 మంది అధికారుల సిబ్బంది పేర్లు అడిషనల్ డీసీపీలు అడ్మిన్ సిహెచ్ కుషాల్కర్,చదివి వినిపించారు. ఫ్లాగ్ డే కార్యక్రమంలో ఏసీపీలు నరసింహులు, రవీందర్ రెడ్డి, సుమన్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, మొగిలి, శ్రీధర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విష్ణు ప్రసాద్, ధరణి కుమార్, రాజేష్, కార్తీక్, ఇన్స్పెక్టర్లు సీఐలు వాసుదేవరావు, ఉపేందర్, ప్రవీణ్ కుమార్, శ్రీను, శ్రీనివాస్, లతీఫ్, రామకృష్ణ, మల్లేశం గౌడ్, జిల్లా రిటైర్డ్ పోలీస్ అధికారులు, రాజులు, వీరారెడ్డి మరియు తదితరులు పోలీస్ అధికారులు సిబ్బంది, సిపి కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొని అమరవీరుల స్థూపం పై పుష్పాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## మైనారిటీ విద్యార్థి మృతిపై విచారణ

**కరీంనగర్ :** కరీంనగర్ సమీపంలోని ముగ్దుంపూర్ మైనారిటీ గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న నదిముద్దీన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కళాశాల పక్కనే రాజీవ్ రహదారిపై లారీ ఢీ కొట్టడంతో విద్యార్థి నదీమ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ అంశంపై మైనారిటీ గురుకుల హెడ్ ఆఫీస్ హైదరాబాద్ నుంచి జిల్లా ఇన్చార్జి మహమ్మద్ సుభాన్ మంగళవారం మైనారిటీ గురుకులాన్ని సందర్శించారు. ఘటనకు జరిగిన అంశాలపై ఆరా తీసి, ఉద్యోగులతో, సిబ్బందితో, పిల్లలతో మాట్లాడి, వివరాలను నోట్ చేసుకున్నారు. విచారణకు వచ్చిన అధికారి సుబహాన్ ను ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆదేశాల మేరకు ఎంఐఎం నేత, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, ఖాజా మజాహారోద్దీన్ లు కలిసి కళాశాలలో నెలకొన్న పరిస్థితులపై మాట్లాడారు. మృతుడి కుటుంబానికి శాఖ పరంగా, ఉద్యోగుల తరపున ఆర్థిక సాయం అందించేలా కృషి చేయాలని జిల్లా ఇన్చార్జి కి విజ్ఞప్తి చేశారు.

## కొండగట్టులో ఈవో శ్రీకాంత్ రావు వినూత్న ఆలోచన

**గర్భగుడి ముఖద్వారం వద్ద స్ప్రింక్లర్స్ ఏర్పాటు**

**జగిత్యాల :** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈవో శ్రీకాంత్ రావు వినూత్న ఆలోచనతో భక్తులను ఆకట్టుకుంటున్నారు. భక్తుల పాదాలు స్వచ్ఛంగా ఉండేలా గర్భగుడి ముఖద్వారం వద్ద స్ప్రింక్లర్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. పైప్ లైన్కు అనుసంధానించిన ఈ స్ప్రింక్లర్స్ ద్వారా గర్భగుడి ప్రవేశ ద్వారం వద్ద స్వయంచాలకంగా నీరు పిచికారీ అవుతుంది. దీని వల్ల భక్తులు గర్భగుడిలో అడుగుపెట్టే ముందు పాదాలు శుభ్రం అవుతూ, ఆలయ ప్రాంగణం పరిశుభ్రంగా ఉంటుంది. ఈ వినూత్న ఆలోచన ఆలయ శుచిత, భక్తుల సౌకర్యం పరిరక్షణలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని సిబ్బంది తెలిపారు. భక్తులు కూడా ఈ ప్రయత్నాన్ని ప్రశంసిస్తూ, "భక్తుల సౌకర్యం కోసం మంచి ఆలోచన చేపట్టిన ఈవో అభినందిస్తున్నారు.

## నల్గొండ జిల్లా కేంద్రంలో పోలీసు అమరవీరులకు నివాళులు

**నల్గొండ :** నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్పరేడ్ గ్రౌండ్లో.. 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం' ఘనంగా జరిగింది. ప్రజా సేవలో ప్రాణాలు అర్పించిన పోలీస్లకు.. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్పి శరత్ చంద్ర పవార్ లు.. ఘనంగా నివాళులు అర్పించారు. 1959 అక్టోబర్ 21న లడఖ్లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద సాయుధ చైనా సైనికులు భారత భూభాగంలోకి చొచ్చుకొచ్చి దాడి చేశారు. ఈ దాడిలో గస్తీ కాస్తున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (అఖీఖఈ)కి చెందిన పది మంది పోలీసులు వీరోచితంగా పోరాడి అమరులయ్యారు. ఈ త్యాగాన్ని స్మరించుకోవడానికి, భారతదేశంలోని అన్ని పోలీసు దళాలు ప్రతి సంవత్సరం అక్టోబర్ 21ని పోలీసు సంస్మరణ దినోత్సవంగా పాటిస్తాయి.

## తాటికొండ రాజయ్య వాఖ్యలకు స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ :** బీఆర్ఎస్ నేత తాటికొండ రాజయ్య వాఖ్యలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పందించారు. నాయిని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో వ్యవస్థలో గౌరవం లేకుండా,అభద్రత భావాన్ని కలిగించేలా చేశారు. ప్రమోద్ అనే కానిస్టేబుల్ మృతి పట్ల రాజకీయం చేయడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో దళిత బిడ్డ అయినా నిన్ను మంత్రి వర్గం నుండి తొలగిస్తే స్పందించిన దాఖలాలు లేవు. ప్రజలకు సుభిక్ష పాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కనీస డిపాజిట్ తెచ్చుకోలేరు అని ఎద్దేవా చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు

**కరీంనగర్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం మానకొండూరు మండలంలోని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్, మెడిసిన్ స్టోర్స్, వ్యాక్సిన్లు నిల్వ చేసే గది, లేబర్ రూమ్, వార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలోని పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవల గురించి పీహెచ్ సీ వైద్యాధికారి సాయి ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల వివరాలు అడిగారు. నూరు శాతం మందికి వైద్య పరీక్షలు పూర్తిచేయాలని అన్నారు. స్క్రీనింగ్ పూర్తయి ఆరు నెలలు గడిచిన మహిళలకు మరో దఫా వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేయించుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రతినెలా ఉచిత మందులు అందజేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు ఉంటాయని విషయాన్ని వారికి తెలియజేయాలని అన్నారు. ఆవరణలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు లేకుండా ఆస్పత్రి పరిసరాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. వారి వెంట డీఎంహెచ్ఓ వెంకటరమణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, వైద్యులు సాయి ప్రసాద్, వెంకటేష్,తహసీల్దార్ విజయ్ తదితరులు ఉన్నారు.

## అర్ధరాత్రి పోస్టుమార్టం... తెల్లారేసరికి అంత్యక్రియలు పూర్తి

**నిజామాబాద్ :** నిజామాబాద్లో సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో నిందితుడు రియాజ్ సోమవారం జరిగిన ఎన్కౌంటర్లో మరణించిన సంగతి తెలిసిందే. అతడి అంత్యక్రియలు ఈ రోజు తెలవరాక ముందే పూర్తయ్యాయి. అర్ధరాత్రి 2 గంటల సమయంలో జిజిహెచ్ ఆసుపత్రి మార్చురీలో రియాజ్ మృత దేహానికి పోస్టుమార్టం జరిగింది. పోస్టుమార్టం పూర్తయిన తర్వాత మూడు గంటల ప్రాంతంలో బందోబస్తు నడుమ రియాజ్ మృతదేహం ఆసుపత్రి నుండి తరలించారు. అనంతరం మృతదేహాన్ని అతని బంధువులకు అప్పగించారు. దీంతో మంగళవారం తెల్లవారుజామున రియాజ్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. కాగా బైకులు,బుల్లెట్ వాహనాలను దొంగిలించడంలో రియాజ్ సిద్ధహస్తుడు. నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ పోలీస్ స్టేషన్లలో నమోదైన పలు కేసులు. గత మూడేళ్లలో దాదాపు 40 కేసులు నమోదైనాయి. దొంగిలించిన వాహనాలకు ఇంజిన్ నంబర్లు మార్చి, మహారాష్ట్రలో వాహనాలు అమ్మి సొమ్ము చేసుకునే వాడు. మూడుసార్లు జైలుకు వెళ్లి బెయిలుపై తిరిగొచ్చిన రియాజ్ నేర చరిత్రను కొనసాగించాడు. ఈ క్రమంలో ఓ దొంగతనం కేసులో రియాజ్ను అక్టోబర్ 17న పోలీసులు అదుపులోకి తీసుకునేందుకు యత్నించారు. స్టేషన్కు తరలిస్తుండగా కానిస్టేబుల్ ప్రమోద్పై కత్తితో దాడిచేసి పరారయ్యాడు. ఈ దాడిలో కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడి మరణించాడు. దీనిని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర పోలీస్ విభాగం పరారీలో ఉన్న నిందితుడిని 2 రోజుల్లోనే జల్లెడ పట్టి పట్టుకున్నారు. అయితే అరెస్టు సమయంలో రియాజ్కు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో అతడిని జీజీహెచ్ దవాఖానకు తరలించి చికిత్స అందించారు. ఈ క్రమంలో ఆస్పత్రి నుంచి తప్పించుకునేందుకు రియాజ్ ప్రయత్నించారు. పోలీసు సిబ్బందిపై దాడి చేసి వారి వద్ద ఆయుధాలు లాక్కునేందుకు యత్నించాడు. దీంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు జరిపిన కాల్పులు జరపగా.. రియాజ్ బుల్లెట్ గాయాలకు మృతి చెందాడు. అనంతరం జీజీహెచ్ దవాఖాన మార్చురీలో సోమవారం అర్ధరాత్రి రియాజ్ మృతదేహానికి పోస్ట్‌మార్టం పూర్తయ్యింది. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులకు అప్పగించడంతో వారు బోధన్ రోడ్డులోని స్మశాన వాటికలో తెల్లవారక ముందే మృతదేహానికి అంత్యక్రియలు పూర్తిచేశారు.